VISALAANDHRA, VIJAYAWADA—Phone No. 376

విశాలాంధ్ర

సంచిక 310

రిజిస్టరు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

సంపుటి 2 ★ విజయవాడ : బుధవారం; మే 27, 1953 ★ సంచిక 70

పెద్దలయ్య మున్సిపల్ కౌన్సిలులో ప్రజాసంఘటన అఖండ విజయం

అద్దంకి, మే 26

పెద్దలయ్య మున్సిపల్ కౌన్సిలులో కమ్యూనిస్టులు, ఇతర వామపక్షాలు కలిసి నిర్మించిన ప్రజాతంత్ర సంఘటన మెజారిటీ స్థానాలను సంపాదించింది. ఈ కౌన్సిలులో 20 స్థానాలున్నవి.

ప్రజాతంత్ర సంఘటనకు 12 సీట్లు, కాంగ్రెసుకు 7 సీట్లు, స్వతంత్రులకు ఒక సీటు వచ్చాయి. ఎన్నికల నిర్వహణలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు నిన్న ప్రకటించబడ్డాయి.

పైనా గుర్తింపుకు తెనాలి పథకాలు

తెనాలి, మే 26

కొరగాని యువకుడయ్యను కొరగాని పనులు చేయకుండా పక్షంలోను, కొరియాయుండి తమ పేరలను ఉపయోగించిన పక్షంలోను కమ్యూనిస్టు పైనాను గుర్తించే విషయమై ఆలోచించగలరని, పనకా విశేషాంధ్ర మంత్రి, వి. రా. స. అధ్యక్షులకు అయిన ఒకానొక లేఖ వ్రాశారు. ప్రేమను బాధ్యత మీదుగాలకు గుర్తించాలని. పైనాకమ్యూనిస్టులు 50 కోట్ల ప్రజల ప్రతినిధి లక్ష్మీ ఈ సందర్భంలో ఒకటి తెలియజేస్తున్నారు.

గుంటూరులో 15 వేల కార్మికుల సర్వవ్యాప్త సమ్మె

బ్రిటిష్ ఇండియా పొగాకు కంపెనీ లాకౌటు పట్ల నిరసనగా

పట్టణ వీధులలో 4 వేలమంది కార్మికుల ఊరేగింపు

గుంటూరు, మే 26

ఈనెల 3 వ తేదీనుండి లాకౌట్ కొనసాగిస్తున్న బ్రిటిష్ ఇండియా పొగాకు కంపెనీ అక్రమ వైఖరిని నిరసించుతూ నేడు 15 వేలమంది వివిధ పరిశ్రమలకు చెందిన కార్మికులు జనరల్ సమ్మె చేసి పట్టణ మంతటా బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరిపారు.

లేబర్ యూనియన్ రాజీ ప్రయత్నాలను త్రోసి రాజని లాకౌటు కొనసాగిస్తున్న ఈ బ్రిటిష్ దొరల కంపెనీ చర్యపట్ల నిరసన తెలుపుతూ ఉదయం 8 గంటలు మొదలు 11 గంటలకు 4 వేల మంది కార్మికులు పట్టణమంతా ఊరేగింపు జరిపారు. ఊరేగింపులో స్త్రీలు అధిక సంఖ్యాకులుగా పాల్గొన్నారు. జూట్ కార్మికులు, నేషనల్ టుబాకో కంపెనీ కార్మికులు, ముతా కార్మికులు, బీడీకుబండ్ల కార్మికులు ఊరేగింపులో ప్రధాన పాత్ర వహించారు.

మునిసిపల్ కార్మికులు ఒక గంట సానుభూతి సమ్మె చేశారు.

విదేశ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా జరిగిన ఈ నిరసన ప్రదర్శనలు పట్టణ ప్రజానీకం సానుభూతిని చూరగొన్నాయి. పట్టణ కార్మికవర్గం ఒక అజేయశక్తిగా ప్రదర్శితమైంది.

11 గంటలకు నల్ల రిబ్బనులు కట్టుకొని జరిగిన బహిరంగసభలో కార్మిక నాయకులు శ్రీ మల్లయ్యలింగం, హుస్సేన్, కనుపర్తి నాగయ్య బి. ఐ. టి. కంపెనీ కార్మికుల న్యాయమైన పోరాటాల గురించి మాట్లాడారు. ఈ పోరాటం ఒక్క కార్మికులదేకాక, పట్టణ కార్మికవర్గంయొక్క, ప్రజలయొక్క పోరాటమని ఉద్ఘాటించారు.

ఈప్రదర్శనలు జరపవలసిందిగా పట్టణ ట్రేడ్ యూనియన్, కమ్యూనిస్టుపార్టీ, తదితర ప్రజాసంఘాలు పిలుపిచ్చాయి

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కొల్లా వెంకయ్యగారి ప్రకటన

గుంటూరుజిల్లా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ కొల్లా వెంకయ్యగారు బి. ఐ. టి. కంపెనీ కార్మికుల పోరాటాన్ని ప్రజలందరూ బలపర్చవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ ఒక ప్రకటన చేశారు. జిల్లాలో అన్నిచోట్ల కార్మికుల పోరాటానికి సానుభూతి తెలుపుతూ బహిరంగసభలు, ప్రదర్శనలు, బహుసభలు జరపవలసిందనీ, విరివిగా నిధి రాబట్టాలనీ కార్మికులకు అందిస్వరపలసిందనీ శ్రీ కొల్లా వెంకయ్యగారు తమ ప్రకటనలో కోరారు.

మంత్రి సుబ్రహ్మణ్యం ఢిల్లీ పయనం

మద్రాసు, మే 26

మద్రాసు రాష్ట్రంలో క్షామ పరిస్థితులకై, అందుకు సంబంధించిన నివారణ చర్యలకైనా చర్యలు జరపడానికి ఆర్థిక మంత్రి సుబ్రహ్మణ్యం రేపుఢిల్లీ వెడుతున్నారు.

అంతర్జాతీయ రంగంలో భారతదేశ ప్రతిష్ఠ

ఇటీవల క్రమంగా పెరుగుతూ వచ్చిందని ప్రధాన మంత్రి నెహ్రూ అభిభాషణ

న్యూఢిల్లీ, మే 25

గతకొద్దినంవత్సరాలుగా అంతర్జాతీయరంగంలో ఇండియా ప్రతిష్ఠ క్రమంగా పెరుగుతూ వస్తూందని ఈ వేళ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నెహ్రూ అన్నారు.

తన గృహానికి ముందున్న ఉద్యాన వనంలో 1500 కు పైగా హాజరయిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ యింకా యిలా అన్నారు:

మన విదేశాంగ పాలసీని గురించి యితరులకున్న సందేహాలన్నీ పూర్తిగా పోయినాయి. మనం శాంతికోసమే కృషి చేస్తున్నామన్న విషయాన్ని ప్రపంచంలోని జాతులన్నింటికీ రుజువు చేశాం. ఇండియా తాను గడించుకున్న ప్రతిష్ఠను ప్రతి ఒక్క దళంలోనూ మన ఆచరణద్వారా కాపాడుకోవలసిఉంది.

ఇటీవల అమెరికా విదేశాంగ కార్యదర్శి మిస్టర్ డల్లస్ ఇండియాకు వచ్చిన సందర్భంలో ఢిల్లీలోనూ, తదితర పట్టణాలలోనూ జరిగిన నిరసన ప్రదర్శనలను గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావించి అలాంటి ఆందోళనలు "అమానుషమైనవిగానూ, ఇండియా ప్రతిష్ఠకు భంగకరమైనవిగానూ" వ్యాఖ్యానించారు.

"ఈ రకమైన చర్యలు మన పాలసీలకు విరుద్ధం" అని కూడా ఆయన అన్నారు.

అభిప్రాయ భేదాలున్నంతమాత్రాన యిలాంటి ప్రదర్శనలూ, అసమ్మతి ప్రకటనలు ఉండరాదు. నిజానికి అభిప్రాయ భేదాలున్నప్పుడే అలా రాకపోకల అవసరం ఉంటుంది. మన రెండు దేశాలు పరస్పరం అర్థంచేసుకొనేందుకు సహాయపడేందుకే మిస్టర్ డల్లస్ నిజానికి ఇండియాకు రావడం జరిగింది.

శాంతి కమిటీల పేరుతో డల్లస్ లాంటి విదేశీయులకు వ్యతిరేకంగా అర్థంలేని ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఈ శాంతి కమిటీలు నిజంగా శాంతికోసమే పనిచేస్తున్నట్లయితే అభిప్రాయ భేదాలు కలసుకొని చర్చించుకోవడం మూలంగానే పరిష్కారమై శాంతి స్థాపించబడుతుందన్న తెలుసు ఉండాల్సింది.

ఆ తరువాత శ్రీ నెహ్రూ తాను బ్రిటిష్ రాణి పట్టాభిషేకోత్సవానికి వెళ్ళేటప్పుడు దారిలో జనరల్ నజీబును కలుసుకొని మాట్లాడతానని తెలియజేశారు.

జమ్మూ ప్రజాపరిషత్తు ఆందోళనను గురించి ప్రస్తావించ శ్రీ నెహ్రూ పరిషత్ బిల్లైతే ఈ ఉద్యమాన్ని ప్రారంభించిందో దానికే అది విరుద్ధమన్నారు. ఈ విషయాన్ని వారుగుర్తించకుండా సమస్యను మరింత క్లిష్టం చేస్తున్నారన్నారు.

మతోన్మాద శక్తులను నిర్మూలించడానికి కృషి సలపాలని కాంగ్రెసు వాదులను ఈ దోషం చుతూ శ్రీ నెహ్రూ మతోన్మాదాన్ని రూపుమాపి అంతరంగిక తగాయిదాలను తుదముట్టించుకోవడంద్వారానే ఇండియా ప్రయోజనాలు కాపాడబడతాయని స్పష్టం చేశారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో ముగ్గురు కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోవడాన్ని నెహ్రూ జ్ఞప్తికి తెచ్చి, కాంగ్రెసువాదులు దీనిని హెచ్చరికగా తీసుకొని ప్రజకు సేవచేయడంద్వారా సన్నిహిత సంబంధాలను పెట్టుకోవాలని కోరారు.

రోజెన్‌బర్గ్ దంపతుల అప్పీల్ నిరాకరణ

వాషింగ్టన్; మే 25

అణు రహస్యాలను సోవియటుకు నివేదించారని కేసుమోపి మరణ శిక్ష విధించబడిన రోజెన్‌బర్గ్ దంపతులకు మూడవసారి అప్పీల్ చేయడానికి అనుమతిని నిరాకరించారు.

గత ఫిబ్రవరిలో ఐసెన్‌హోవర్, వీరు తమ శిక్షను రద్దుచేయవలసిందిగా కోరిన కోర్కెను నిరాకరించాడు.

అణు రహస్యాలను చేరవేసినట్లు ఒప్పుకొన్నా, లేక దీనికి సంబంధించిన భాగోగట్టాలను తెలియజేసినా, వీరిని క్షమిస్తామంటూ ప్రభుత్వం పెట్టిన షరతులను వీరు నిరాకరించారు.

వీరు నిర్దోషులనీ, రాజకీయ కక్షలతో ఈ నేరమారోపించ బడిందనీ, వీరిని విడుదల చేయాలనీ, ప్రపంచ వ్యాపితంగా ఆందోళన జరుగుతున్న విషయం పాఠకులకు విదితమే.

డాలర్ సామ్రాజ్య వాదానికి లొంగరాదు

పాకిస్తాన్ కమ్యూనిస్టు నాయకుని హెచ్చరిక

లాహోర్, మే 25

ఇండియా, పాకిస్తాన్, మధ్యప్రాచ్య దేశాలను సంయుక్త రక్షణ విధానమనే పేరుతో ఒక కూటమిలోకి చేర్చడానికే డల్లస్ పర్యటన అంతరార్థం అంటూ పాకిస్తాన్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఫెరోజుద్దీన్ మన్సూర్ ఒక ప్రకటన గావించారు.

"పాకిస్తాన్ ప్రభుత్వం డాలర్ సామ్రాజ్య వాదపు పలుకుబడి కిందకు రాకూడదు. అలావచ్చిన పక్షంలో శాంతి, భద్రత, న్యాయాలపై ప్రపంచ ప్రజలు సాగించే పోరాటానికి విఘాతం కల్గించుతుంది" అని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నాడు.

వీట్ మిన్‌ల విజయం

హాంగ్‌కాంగ్, మే 25

మే 10 న తేదీకి అంతమయ్యే వారంలో టోంకింగ్ మైదానంలో అయిదు క్రొంచి స్థావరాలను తుడిచిపెట్టి నాశనం చేసినట్లు వీట్ మిన్ ప్రజానాయకుడు హోచిమిన్ ప్రకటించాడని నవచైనా వార్తాసంస్థ తెలియజేసింది.

ఈ స్థావరాలను నాశనంచేసిన ప్రతి యుద్ధంలోను, ఆయుధాలను మందుగుండు సామగ్రిని వీట్ మిన్‌లు వశపరచుకొన్నారు.

టర్కీకి డల్లెస్ రాక

ఇస్తాన్‌బుల్, మే 25

కరాచీనుండి డల్లెస్ నేడు ఇక్కడికి వచ్చారు. ఇస్తాన్‌బుల్ గవర్నర్, టర్కీలోని అమెరికా రాయబారి డల్లెస్‌కు స్వాగతం ఇచ్చారు. డల్లెస్ రేపు అంకారా వెళ్ళుకున్నాడు.

హైద్రాబాద్ రేడియో ఆర్టిస్టులు ఆదివారంనాడు సమ్మెకై రేడియో గాయకులకు స్వర పరీక్ష చేయడాన్ని నిరసిస్తూ తీర్మానించారు.

నవయుగ వైతాళికుడు వీరేశలింగం పద్మంతి

యుగప్రవర్తకశ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారు అనువులు వీడి నేటికి సర్గా 34 ఏళ్ళు.

అయినా, ఆంధ్ర సాహిత్య వికాసంలోనూ, ఆంధ్ర సాంఘిక విప్లవ విస్తృతిలోనూ ఆయన సజీవంగానే ఉన్నారు. ఆంధ్ర జాతితోపాటు ఆయన సదా చిరంజీవిగా ఉంటారు.

బ్రతుకు బస్సాగి, కాలం యీడ్చే తెలుగు పడుచుల జీవితాల్లో వీరేశలింగం పంతులుగారు కొత్త ఆశలు చిగురింప జేశారు. దురాచారాల్లో దిగబడిపోతున్న ఆంధ్ర సాంఘిక జీవితంలో వీరేశలింగం పంతులుగారు విప్లవం తీసుకొచ్చారు. మొదలిపడిన ఆంధ్ర సాహిత్య రంగానికి రాచబాటలు నిర్మించారు.

ఆంధ్రజాతికి సంస్కారం ప్రసాదించి, కొత్త ఊపంపోసిన నవయుగ వైతాళికుడు శ్రీ వీరేశలింగంపంతులుగారికి యివే మా జోహార్లు.

— సంపాదకవర్గం.

అమూలనున్న విశాఖలోకాని, ఈమూలనున్న తిరుపతిలోగాని ఆంధ్రరాజధాని నెలకొల్ప తగదు!

విజయవాడనే రాజధానిగా ఎంచుకోవడం సముచితమని మద్రాసు ఆంధ్రుల సూచన

మద్రాసు, మే 25

ఆంధ్ర రాజధానిని ఆ మూలనున్న విశాఖపట్నంలోగాని, ఈ మూలనున్న తిరుపతిలో కాని నెలకొల్పమని కోరడంలో అర్థంలేదు. రాజధానికి ఉండవలసిన లక్షణాలన్నీ విజయవాడకున్నాయి, విశాలాంధ్ర ఏర్పడి హైద్రాబాద్ రాజధాని అయ్యేవరకూ ఆంధ్ర రాజధానిని విజయవాడ ప్రాంతంలో ఏర్పరచుకోవడం అవసరమంటూ యిక్కడ 'కిన్నెర' పత్రికా కార్యాలయంలో జరిగిన ఆంధ్రులసభకు అధ్యక్షత వహించిన శ్రీ క్రొవ్విడి లింగరాజుగారన్నారు.

తెలుగు దేశమంతటా తజ్జన భర్జనలు జరుగుతున్న రాజధాని సమస్యపై మద్రాసులోని ఆంధ్రుల అభిప్రాయాన్ని వ్యక్తపరచే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయబడిన ఈ సభకు పలువురు విచ్చేశారు.

సమావేశకర్త శ్రీ పందిరి మల్లికార్జునరావుగారు సభికులకు స్వాగతం చెబుతూ నేటి పరిస్థితులనుబట్టి శ్రీబాగ్ ఒడంబడికను పరిశీలించుట అవసరమనీ, దానిని అక్షరశః అమలుజరపాలనీ రాయలసీమవారు పట్టుపట్టడం సబబు కాదనీ అన్నారు.

అందరికీ అందుబాటులో ఉండి, కేంద్రస్థానంలోవున్న విజయవాడలోనే ఆంధ్ర రాజధానిని ఏర్పరచడం యుక్తంగా ఉండునని తెలియజేశారు.

సభకు అధ్యక్షత వహించిన "ప్రజాపత్రిక" సంయుక్త సంపాదకులు శ్రీ క్రొవ్విడి లింగరాజుగారు మాట్లాడుతూ తాత్కాలిక రాజధానిని మాత్రమే ఎంచుకోమని కోరడంలో కేంద్రం ఉద్దేశ్యమేమిటో శాసనసభ్యులు తెలుసుకోవాలన్నారు.

లింగరాజుగారి అభిభాషణ

ఆ తరువాత రాజధాని విషయంలో వినపడుతూన్న విజయవాడ, విశాఖ, తిరుపతి పట్టణాలను గురించి ప్రస్తావించి యిలా అన్నారు:

విశాఖపట్నం అని ధ్వని వినిపిస్తోంది. విశాఖపట్నం అని ప్రకాశం పంతులుగారు ఎప్పుడూ అనలేదు. ఆ పుకారును ఆయన ఖండించకపోవడంవలన ఆయన అభిప్రాయంగా అది ప్రచారమవుతున్నది. అంతేకాని అందులోనిజంలేదు. అలాగే తిరుపతిలో రాజధాని పెట్టమని కోరటం అన్యాయం. అంతేగా అవసరమనుకుంటే అక్కడ హైకోర్టు పెట్టవచ్చు. తిరుపతి రాజధాని కానాలనే వారు ఏమాత్రం దూరాలోచన లేకుండా అంటున్నారు. విజయవాడ గుంటూరుల మధ్య రాజధానిని నిర్మించుకోవడం యుక్తంగా ఉంటుంది. రాజధానికి కావలసిన లక్షణాలన్నీ విజయవాడ కున్నాయి.

శ్రీ దంటు శ్రీనివాసశర్మగారు మాట్లాడుతూ కమ్యూనిస్టులు అందరికంటే ముందుగా రాజధానిగా విజయవాడను సూచించారని, వారి ప్రత్యేక్షలంతా ఆవూరు పనికిరాదనటం రాజనీతి ఎంత మాత్రం కాదన్నారు.

ఆంధ్రనాయకుల సూచన

కల్నల్ తాడేపల్లి శంకరశాస్త్రిగారు మాట్లాడుతూ రాజధాని విషయంలో ఆంధ్రనాయకులు అనుసరించుతున్న పద్ధతులనుపిమర్శించారు. హైదరాబాద్ తాత్కాలికంగానూ, శాశ్వతంగా గానీ రాజధానిగా మనం చేసుకోలేని పక్షంలో దేశానికి మధ్య ప్రాంతంలోవున్న విజయవాడలోనే మన రాజధానిని ఏర్పరచుకోవడం సవ్యమని అన్నారు.

గిడుగు సీతాపతి, వి. యస్. శర్మ మొదలుగాగలవారు ప్రసంగించిన అనంతరం సభలో ఈ క్రింది తీర్మానం ఆమోదించబడింది:

"హైద్రాబాద్ నగరమును ఆంధ్ర రాష్ట్రానికి శాశ్వత రాజధాని, తాత్కాలిక రాజధాని విజయవాడ ప్రాంతంలో ఏర్పాటు చేయాలనీ రాజధాని నిర్ణయానికోసం జూన్ 1 వ తేదీన సమావేశమవుతున్న ఆంధ్ర శాసనసభ్యులను అభ్యర్థిస్తున్నాం.

విజ్ఞాన కేంద్రంగా తిరుపతి

అభివృద్ధి చేయాలని

దేవస్థాన ప్రతినిధుల అభ్యర్థన

మద్రాసు, మే 25

కాంగ్రెసు నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు వుదయం కారులో తిరుపతివెళ్ళి తిరిగివచ్చారు.

అక్కడ తిరుపతి దేవస్థానానికి సంబంధించినవారు సంజీవరెడ్డిగారితో మాట్లాడుతూ తిరుపతి తరతరాలుగా పవిత్రక్షేత్రపుణ్యక్షేత్రంగానూ, యాత్రాస్థలంగానూ విరాజిల్లుతున్నదనీ, అట్టి పవిత్రస్థలాన్ని చక్కని విజ్ఞాన కేంద్రంగా వృద్ధి చేయడం సముచితమని తెలియజేశారు. అలాంటి ప్రదేశంలో రాజధానిని నెలకొల్పి రాజకీయ వాతావరణాన్ని ప్రవేశపెట్టడం తగనపని కాదనే అభిప్రాయాన్ని వారు వెలిబుచ్చారు.

ఇటీవల దేవస్థాన ఆదాయం 10 లక్షలనుండి 40 లక్షలవరకూ పెరిగిందనీ ఆ డబ్బుతో తిరుపతిలో విద్యాకేంద్రాలను అభివృద్ధి చేయడం అవసరమని వారు చెప్పారు.

సంజీవరెడ్డిగారు, వారు చెప్పిన విషయాలన్నింటినీ జాగ్రత్తగా పరిశీలించుతానని తాము ముందు చేయబోయే నిర్ణయాలలో ఈ విషయాలను గుర్తుంచుకోగలమనీ చెప్పి వచ్చారు.

రహస్యంగా ఓటుచేయాలి

పాలకొల్లు పట్టణ యువజన సంఘ ప్రతినిధులు మే 20 వ తేదీన శ్రీ టీబు శ్రీరాములుగారి అధ్యక్షతను సమావేశమై, ఆంధ్ర శాసన సభ్యులు రాజధాని నిర్ణయంపై సమస్త బ్యాలెట్ ద్వారా ఓటు చేయాలని, విజయవాడను రాజధానిగా నిర్ణయించాలని కోరుతూ తీర్మానించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు శ్రీ ఎస్. వి. దేశపాండే అస్తమయం

న్యూఢిల్లీ, మే 25

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సభ్యులు శ్రీ యస్. వి. దేశపాండే చిరకాలంగా కంఠవ్యాధితో బాధపడుతూ నిన్నరాత్రి కీర్తిశేషులయారని తెలుపుటకు విచారిస్తున్నాము.

ఈ విషాద వార్తను వెలువరిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీవారిలా ప్రకటిస్తున్నారు:

"భారతకమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ యస్. వి. దేశపాండే మరణానికి కేంద్ర కమిటీ తన గాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతున్నది.

"పాతిక సంవత్సరాలకు పూర్వం మీరటు కుట్రకేసు పేరుతో ప్రభుత్వం ప్రముఖ కామ్రేడ్స్ అందరినీ న్యాయస్థానంలో నిలబెట్టినప్పుడు యువక నాయకులలో ఒకరైన కామ్రేడ్ దేశపాండే పార్టీ పతాక ప్రతిష్ఠా గౌరవాలను కాపాడిన ఉదంతాన్ని నేడు సంస్మరిస్తున్నాం.

"బొంబాయిలో కామ్రేడ్ దేశపాండే మార్క్సిస్టు అధ్యయన తరగతులను నడిపించి యువక కార్మికులకు మార్క్సిజంలో తరిఫీదునిచ్చిన ఉదంతాన్ని నేడు సంస్మరిస్తున్నాము.

"కామ్రేడ్ దేశపాండే తన జీవిత సర్వస్వాన్ని కార్మిక వర్గానికీ, పార్టీకి అంకితం చేశారు. మేము ఆయనను కూర్చి పెలలో ఆస్పత్రిలో కలుసుకున్నప్పుడు తీవ్ర వ్యాధితో బాధపడుతూ కూడా త్వరలోనే తాను నయమై తిరిగి పార్టీ సేవకు ప్రజా సేవకు నడుముకట్టగలననే దృఢ విశ్వాసాన్ని వెలిబుచ్చారు.

"ఆయన ఆ మందికోర్కె ప్రకారం కమ్యూనిస్టుకూ కర్తవ్యప్రబోధం చేస్తూ ఆత్మ విశ్వాసాన్ని పురికొల్పుతూ శాశ్వతంగా నిలిచి వుంటుంది.

"కామ్రేడ్ దేశపాండే కుటుంబానికి కేంద్రకమిటీ తన సానుభూతాన్ని ప్రకటిస్తోంది"

శ్రీ దేశపాండే కంఠవ్యాధి వల్ల చిరకాలంగా బాధపడుతున్నారు. వైద్యులు పొట్టకోసి ఒక గొట్టం పెట్టారు. శ్రీ దేశపాండే ఆ గొట్టం ద్వారా మూత్రమే అన్నపానీయాలు తీసుకొంటూ వుండేవారు. ఈ స్థితిలో కూడా మహోపద్రవం స్టాలిన్ మరణించినప్పుడు ఆయన కామ్రేడ్ ఫైదానికివచ్చి విషాదతప్తులైన ప్రజానీకాన్ని ఊరడిస్తూ ప్రసంగించారు.

బ్రిటిష్ హింసాకాండకు సంయుక్త ప్రతిఘటన

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ ఉద్బోధ

లండన్, మే 25

ఆఫ్రికాలోని దారుణ పరిస్థితులను విమర్శించుతూ బ్రిటిషు కమ్యూనిస్టు పార్టీ కార్యనిర్వాహకవర్గం నిన్న ఒక ప్రకటన చేసింది.

ఆఫ్రికాలో వివిధ ప్రదేశాల పరిస్థితులను వివరిస్తూ ఆ ప్రకటన ఇలా తెలియజేసింది:

ద. ఆఫ్రికా:-"90 లక్షల ఆఫ్రికన్లు మలాన్ పాటు నిరాకరించారు. కొన్ని ఎన్నికల నిబంధనలు నిర్ణయించాడు. అయినప్పటికీ యూరోపియన్లు కొద్ది మైనారిటీ వోట్లతో అతడు గెలిచాడు. అతని నిరంకుశతను ప్రతిఘటించిన ఫలితంగా వేలకొలది ఆఫ్రికన్లు ఇండియన్లు, నల్లజాతివారు జైళ్ళలో మగ్గుతున్నారు."

కెన్యా: "అతిసామాన్యమైన ప్రజాతంత్ర హక్కులను అడిగిన పాపానికి గాను అధునాతన హింసా బీభత్సకాండ ప్రజలపై ఉపయోగించబడుతూంది."

మధ్యఆఫ్రికా: "ఇటీవల తెల్లవారి కోర్కె ననుసరించి టోరీ ప్రభుత్వం అభివృద్ధి నిరోధకమైన ఫెడరల్ స్కీమును సూచించగా 80 లక్షల ఆఫ్రికన్లు దానిని ప్రతిఘటిస్తున్నారు"

"బ్రిటిష్ సామ్రాజ్య వాదుల దోపిడిని, హింసాకాండను, ప్రజలపైసాగించే దౌర్జన్యాన్ని సంయుక్తంగా ఎదుర్కొనడం బ్రిటిషు ప్రజలకూ ఆఫ్రికన్ ప్రజలకూ లాభకరం."

ఆస్ట్రియా సంధి

మాలిక్ వ్యాఖ్య

లండన్, మే 25

బుధవారంనాడు లండన్‌లో ఆస్ట్రియా సంధి ఒడంబడికను గురించి జరుగనున్న సమావేశం, ఇదివరకు జరిగిన సమావేశాలకన్నా ఎక్కువ ఫలితాలను ఇస్తుందని ఆశించరాదంటూ లండన్‌లోని సోవియట్ రాయబారి జాకోబ్ మాలిక్ అన్నాడు.

ఈ విషయాన్ని బ్రిటిష్ ఆహ్వానాన్ని సోవియట్ తిరస్కరించింది.

మామూలు రాజకీయదౌత్య మార్గాల ద్వారానే ఈ విషయం చర్చించితే బాగుంటుందని మాలిక్ అన్నట్టు మాస్కో రేడియో ప్రకటించింది.

"ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా రాజకీయ దౌత్య మార్గాలలో ఈ విషయాన్ని చర్చించడం ఇష్టపడితే పరిస్థితులలో సహేతుకంగా ఉండేది" అని మాలిక్ అన్నాడు.

"ఆస్ట్రియా సంధి ఒడంబడిక విషయమై నాల్గు రాజ్యాల ఉపమంత్రుల సమావేశం, అంతర్జాతీయ అధికారసంస్థగా పరిగణించ వీలులేదు. ఆరుగురి సమావేశాన్ని పిలిచేముక్కు 1945 పోట్స్‌డాం సమావేశం సమసరించి విదేశాంగ మంత్రులసమితి ఉంటుంది" ఇనికూడా మాలిక్ అన్నాడు.

నాల్గు అగ్రరాజ్యాల ప్రతినిధులు లండన్‌లో సమావేశమై ఈ విషయం చర్చించాలని బ్రిటన్ రష్యాను ఆహ్వానించింది.

"భావప్రకటనా స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభయమిచ్చే వరకు విశ్రమించము."

విశాలాంధ్ర

27-5-53 బుధవారం

కుంటి సాకులు

తిరుపతిని రాజధానిగా చేయించడానికై రాజగోపాలాచారిగారు, ఆయన అనుచరులూ పన్నిన పన్నాగం జగమెరిగిన సత్యం.

ఈ పన్నాగంలో ఆంధ్ర భవిష్యత్తును బలిచేయనున్న ముఠాలను ఒక కంటకనిపెట్టమని కమ్యూనిస్టు నాయకులు శ్రీ నాగిరెడ్డి ఆంధ్ర దేశాన్ని హెచ్చరించారు.

నిజం పొక్కిపోయిందని ఉక్కిరిబిక్కిరౌతున్న మంత్రి శ్రీ శంకరరెడ్డి స్వసమర్థనకై సాకులు వెదకడం మొదలెట్టారు.

తిరుపతిని రాజధానిగా కోరుకోవడంలో రాజగోపాలాచారిగారిప్రభావం ఏమీ లేదట! తిరుపతిని గురించి రంగాగారు కనిపెట్టిన గుణగణాలు చూచేసరికి తనకుకూడా మోజుపుట్టిందట! తిరుపతిపైన తమిళులు యింకా హక్కు వదలుకోలేదట! ఆ హక్కు అంతం చేయడానికి అక్కడే రాజధాని వుండాలట! తిరుపతిలో సత్రాలు పుష్కలంగా వున్నాయట! వాటిల్లో గవర్నమెంటు ఆఫీసులు పెట్టుకోవచ్చునట!

శంకరరెడ్డిగారు వెలువరించుతున్న యీ సుభాషితాలన్నీ తమ రాజకీయ దురుద్దేశ్యాన్ని మరుగు పర్చుకోడానికి చూపుతున్న సాకులుగానే వున్నాయి గాని, సబబుగానూ, సవ్యంగానూ మాత్రం లేవు.

ఎవరో, ఏదో తప్పుడు కోరిక కోరారని దానికి ఉలికిపడి, అక్కడ రాజధాని పెట్టుకొందామనడంలో అర్థమేమైనా వున్నదా? సరిహద్దు తగాయిదాలు లక్ష రావచ్చు. అలాంటి తగాయిదా లొచ్చినప్పుడు తగిన సాక్ష్యము సంపాదించుకొని, ప్రజాభిప్రాయాన్ని కూడగట్టుకుని, న్యాయానికి నిలబడితే మన హక్కుల్ని మనం కాపాడుకోగల్గుతాం. నిజానికప్పుడే, తిరుపతిని గురించి తమిళజాతీయ దురహంకారులెవరైనా నోరు మెదిపితే, అది కాదనగలసత్తా మనకుంటుంది. ఈ పని రాజధాని ఎక్కడున్నా మనం చేసుకోవచ్చు. దీనికీ, రాజధానికీ ముడిపెట్టడం బట్టతలకూ, మోకాలికీ ముడిపెట్టడంతప్పమరేమీ కాదు. ఇతర సదుపాయాలేమీ లేకపోయినా, యితర ప్రాంతాలకు ఎన్ని యిబ్బందులున్నా యీ అంశం మీదే రాజధాని నిర్ణయించాలనడం మాత్రం హాస్యాస్పదమౌతుంది.

పైపెచ్చు యావద్భారతీయ సంతృప్తి పర్చగలినచోట. సమీకరించ గలిగినచోట మనం రాజధాని పెట్టుకుంటే యిటువంటి సరిహద్దు సమస్యల్లో మన జాతిని కూడగట్టుకు రావడం సుకరమౌతుంది. అంటేకని శ్రీ శంకరరెడ్డి తెస్తున్న వాదంలో పసేమీ కన్పడటంలేదు.

ఇలాగే, ప్రభుత్వ కార్యాలయాలు పెట్టుకోడానికి పుష్కలంగా సత్రాలున్నాయని శ్రీ శంకరరెడ్డి చెబుతున్న మాటలుకూడ వింతగా కన్పడుతున్నాయి. సత్రాల్లో రాస్తు వేసే యీకార్యక్రమానికి శంకరరెడ్డిగారు ఎందుకు ఒడిగడుతున్నారో మాకు బోధపడటంలేదు. అసలక్కడ, ఆఫీసుల కవసరమైనన్ని సత్రాలూ లేవు. ఉన్న వాటిల్లో ఆఫీసులకు పనికి వచ్చేవీ తక్కువే. పోనీ పనికి వస్తాయే అనుకుందాం. ఆ సత్రాలన్నింట్లోనూ ఆఫీసులు పెడితే యాత్రికులేంగావాలి? రోజూ వేలాదిగావచ్చే యాత్రికులకు తల దాచుకోడానికి చోటెక్కడ దొరుకుతుంది? అందుచేత అర్థం పర్థంలేని వితండవాదనలకు దిగవద్దనీ, బేసబబైన వాదనలతో దేశాన్ని మోసగించవద్దనీ శ్రీ శంకరరెడ్డి ముఠాకూ, రంగాముఠాకూ మేము హెచ్చరిస్తున్నాం.

తిరుపతి రాజధానిగా పెడితే ఆంధ్ర దేశానికి ఎంతమూలా అవుతుందో, ఎన్ని ప్రాంతాలకు దూరమౌతుందో ఒకసారి ఆలోచించండి. చివరకు రాయలసీమలోని అనంతపురానికి కూడా తిరుపతి 188 మైళ్ళ దూరం వున్నది. ఆదోనికి 220 మైళ్ళున్నది. ఇక అటు ప్రక్క చూద్దామా, శ్రీకాకుళానికి 538 మైళ్లు, విశాఖపట్టణానికి 457 మైళ్లు దూరమున్నది.

విజయవాడ చూద్దామా అటు అనంతపురానికి 322 మైళ్ళు, తిరుపతికి 240 మైళ్ళూ ఇటు శ్రీకాకుళానికి 298 మైళ్లూ, దూరానవున్నది. అలాంటప్పుడు అన్నిటికీ సమ దూరంలోవుండి, అన్ని సదుపాయాలూ కలిగిన విజయవాడను రాజధానిగా పెట్టుకోవడమే మన ఆంధ్ర జాతికి మంచిది. దీనికితోడు అనంతపురంలో హైకోర్టు పెట్టుకుంటే రాయలసీమకు కూడా తగిన సదుపాయం ఏర్పడుతుంది.

శంకరరెడ్డిగారు ఎంతకమ్మేసుకోవాలని ప్రయత్నిస్తున్నా, రాజధాని విషయంలో రాజగోపాలాచార్యులవారి కుట్రను ఆంధ్ర ప్రజలు మరచిపోరాదు. నెల్లూరులో రాజధాని పెట్టించాలని రాజగోపాలాచార్యులవారు పూదితే, దానికోసం శ్రీ శంకరరెడ్డి వగైరాలు యత్నించిన సంగతీ, శంకరరెడ్డిగారిని ముఖ్యమంత్రిగాచేసి మన రాష్ట్ర పరిపాలనను తన చెప్పుచేతల్లో పెట్టుకోవాలని చేసిన యత్నమూ మనం మర్చిపోవద్దు. తిరిగి తిరుపతి పేరుతో యిప్పుడు సాగిస్తున్న కుతంత్రం సాగనివ్వద్దు.

తిరుపతే రాజధానైతే మన జాతికికలకాలం కలకవేసేగాయం తగులుతుంది. ఆంధ్రజాతికి పరమశత్రువైన రాజగోపాలాచార్యుల వారికుట్ర ఫలిస్తుంది. ఆంగ్రుల సిరిసంపదలు మద్రాసు నగరానికి ధారాదత్తమౌతాయి. తస్మాత్! జాగ్రత; జాగ్రత.

అమెరికాకు తేయాకు ఎగుమతి

ఈ సంవత్సరం నూటికి 31 వంతుల పెరుగుదల

బొంబాయి, మే 26

మార్చి 31, 1953 తో అంతమయిన సంవత్సరంలో అమెరికాకు ఇండియా తేయాకు ఎగుమతులు నూటికి 31 వంతులు పెరిగాయని, నేడిక్కడ ప్రకటించబడిన లెక్కలద్వారా తెలుస్తున్నది. ఈ సంవత్సరం 39,686 పౌండులు తేయాకు అమెరికాకు ఎగుమతి అయినదనగా, అంతకు ముందు సంవత్సరంలో 30,267 పౌండులు ఎగుమతి చేయబడెనంట.

అలాగే సిలోన్, ఇండోనీషియా దేశాలకుంచి కూడా అమెరికాకు టీ ఎగుమతులు ఎక్కువయ్యాయి.

'తమిళ నాయకుల విద్వేషపూరిత ఉపన్యాసాలు విని రెచ్చిపోకండి'

చిత్తూరు ఆంధ్ర - తమిళ సోదరులకు జిల్లా కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

పుత్తూరు, మే 22

చిత్తూరుజిల్లాలో మైనారిటీగావున్న తమిళుల సాంఘిక, వైజ్ఞానిక, రాజకీయ హక్కులకై కమ్యూనిస్టుపార్టీ పోరాడుతుందని, జాతీయ సైమ్యాలు రేకెత్తించే కొందరు తమిళ నాయకుల ఉపన్యాసాలువిని రెచ్చిపోవద్దని విజ్ఞప్తి చేస్తూ జిల్లాపార్టీ సహాయకార్యదర్శి శ్రీ పి. నాగులు, పార్టీ సభ్యుడు శ్రీ కె. కృష్ణారెడ్డిగార్లు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో ఈ విధంగా వుంది. చిత్తూరు జిల్లాతోసహా 11 జిల్లాల మూడు తాలూకాలతో కూడిన ఆంధ్ర రాష్ట్రాన్ని త్వరలో ప్రత్యేకిస్తామని, సరిహద్దు నిర్ణాయక సంఘాన్ని పంపుతామని కేంద్ర ప్రభుత్వపు ప్రకటన జరిగినప్పటినుంచి తమిళ జాతి దురహంకారులయిన శివజ్ఞానగ్రామణి, వినాయగం (ఎం. ఎల్. ఏ.)గార్లు చిత్తూరు జిల్లా లక్షాధికార్లయిన త్యాగరాజ మొదలి (ప్రొద్దుటూరుపేట), శ్రీనివాస మొదలి (పుత్తూరు) రంగనాథ మొదలి (చిత్తూరు) గార్లతో కలసి తిరుత్తని, చిత్తూరు, పుత్తూరు, వగైరా పట్టణాలలో నాటికి సుమారు 20-25 మందిగావున్న తమిళులను జాతి, భాషల పేరుతో రెచ్చగొడుతూ తమిళ యువకులను సమీకరించి మొదట, 'తమిళ పుత్తర సరిహద్దు రక్షణ సంఘం, ద్వారా సభలుఏర్పాటు చేయించి ఆ సభలలో తెలుగు వారిని నానా దుర్భాషలాడుతూ ఉపన్యసించారు. ఆ ఉపన్యాసాలతో రెచ్చిపోయిన తమిళ యువకులు, తిరుత్తని, పుత్తూరు, ప్రభుత్వ కార్యాలయాలముందు తిరుపతి - చిత్తూరు బస్సు తమిళ నాడులో చేరాలంటూ - నినాదాలిస్తూ పికెటింగుచేశారు. తిరుత్తనిలో యీ పికెటింగు లాఠీఛార్జీని గూడ చవిజూసింది.

ఆంధ్ర తమిళ ప్రజలమధ్య చిచ్చు

తెలుపు తమిళ ప్రజలమధ్య తాము పెట్టిన నిప్పును పెద్దమంటగా చేయుట ద్వారా కేంద్ర ప్రభుత్వ దృష్టిని ఆకర్షించాలని, తద్వారా తమకు మెజారిటీ లేకపోయినా తిరుత్తని తాలూకానైనా పూర్తిగా అరవదేశంతో లీనం చేసుకుందామని (చిత్తూరు, చంద్రగిరి, పుత్తూరు, తమకురావని వారికి తెలుసు) ఈ నెల 18 వ తేదీ సాయంత్రం పుత్తూరులో శివజ్ఞాన గ్రామణి, వినాయగం, త్యాగరాజ మొదలి ప్రభృతులు తిరుత్తనినుంచి రప్పించిన తమిళ యువకుల సేనాకా స్థానిక యువకులనుగూడ సమీకరించి ముందుగనే వారికి కర్రలు యిచ్చి మీటింగు ముందు హల్చల్ చెట్టుకున్నారు. ఉద్రేకపూరిత ఉపన్యాసాలు చేస్తూ తమిళులను రెచ్చగొట్టారు. క్రోధావేశాలతో రెచ్చిపోయిన యిరుపక్షాలూ కర్రలతో రాళ్ళతో కొట్టుకున్నారు.

ఈ పరిస్థితుల్లో స్థానిక కమ్యూనిస్టు నాయకులు శ్రీ జి. శివయ్య, ఎ. రంగనాథం తదితరులు ఇరుపక్షాలను శాంతపర్చేందుకై వారిమధ్యకు వెళ్లి ఆపుదల చేయ ప్రయత్నించారు. ఆసందర్భంలో శ్రీ జి. శివయ్యగారి మణికట్టుమీద కర్రతో బాదారు. ఒక తెలుగు బస్సు డ్రైవరును స్పృహ తప్పేటట్టా కొట్టారు. 8 మందికి కర్రదెబ్బలు తగిలినవి. జనాన్ని అదుపు ఆజ్ఞలలో పెట్టేందుకు లాఠీచార్జీ ద్వారా ప్రయత్నించిన స్థానిక సబ్‌యినస్పెక్టరు తల చిల్లిపడునట్లు కొట్టారు. 6 మంది పోలీసులకు కర్రదెబ్బలు తగిలినవి. 10 మందికి పైగా తమిళులకు కర్ర, రాయి దెబ్బలు తగిలినవి.

ఉద్రేకపూరిత ఉపన్యాసాలు

వినాయగం, గ్రామణీలు మాత్రం మూడు పైపుల గోడవున్న ఆ సభా వేదికపై నిరపాయకరంగా వుండి దూరశ్రవణ యంత్రాలద్వారా వుద్రేక పూరితంగా ఉపన్యాసాలు సాగిస్తూనే అప్పటున్న రిజర్వు, పోలీసు అధికారులు "రాజాజీకి చెప్పి మీపై తీవ్రచర్య తీసుకునేట్టు చేస్తామంటూ" బెదిరించారు. సుమారు అర్ధగంట కోలాహలం అనంతరం, అధికంగా పోలీసులురావడం, వాళ్ళుచర్యకు నడుంకట్టే పోలీసు వ్యాన్లలో ఎక్కించబడి తీసుకుపోబడుతున్నారని చెప్పడం, పట్టణంలో 144 వ సెక్షను జారీచేయడం జరిగింది.

అనేక సంవత్సరాలనుంచి అన్యోన్యంగా జీవిస్తున్న పట్టణ ప్రజలమధ్య నేడు విషపూరిత వాతావరణం ఆవరించింది. సోదరప్రజలమధ్య చిచ్చు రేపిన తమిళ నాయకులు ఇంతటనయినా వూరుకోక ఇంకా గందరగోళాన్ని లేవదీస్తున్నారు.

శాంతియుతంగా మెలగుతున్న ప్రజల మధ్య అశాంతిని రేపుతున్న ఈ తమిళ నాయకుల చర్యలను మేము ఖండిస్తున్నాము. ఆంధ్ర తమిళ సోదరులు అనవసరముగా వీరి వుపన్యాసాలు విని రెచ్చిపోవద్దని విజ్ఞప్తిచేస్తున్నాము. జిల్లాలో మైనారిటీగావున్న తమిళ సోదరుల సాంఘిక, వైజ్ఞానిక, రాజకీయ హక్కుల రక్షణకై జిల్లా కమ్యూనిస్టుపార్టీ పోరాడుతుందని హామీ యిస్తున్నాము.

వినోద యాత్రల ప్రాముఖ్యత

షేక్ అబ్దుల్లా వివరణ

శ్రీనగర్, మే 24

ఇండియాలో వినోద యాత్రలను ప్రోత్సహించవలసిన ఆవశ్యకతను గురించి ఈ వేళ కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా శ్రీనగర్‌లో ఇండియా ప్రభుత్వ విహార కేంద్రానికి ప్రారంభోత్సవం జరుపుతూ నొక్కి వక్కాణించారు.

ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ యింకా యిలా అన్నారు:

వినోద యాత్రల మూలంగా ఇతర విధాలుగా లాభం ఉండటమేగాక వివిధ ప్రాంతాల్లోని ప్రజలు ఒకరినొకరు అర్థంచేసుకోవడానికి వినియోగపడతాయి. పరస్పర సుహృద్భావం ఏర్పడటానికి అవి తోడ్పడతాయి.

ఇప్పుడిప్పుడే వినోదయాత్రల ప్రాముఖ్యత ఇండియాలో గ్రహించబడుతూంది. అందువలనే దీనిని ఇంకా ప్రోత్సహించే దృష్టితో ఇండియా ప్రభుత్వం దేశంలోని ముఖ్యమైన ప్రదేశాలలో విహార కేంద్రాలను స్థాపించడానికి పూనుకున్నది. ఈ కేంద్రాలు యాత్రికులకు కావలసిన సహాయాన్ని అందించడమేగాక వారికి కావలసిన సౌకర్యాలను కలుగజేస్తాయి.

ప్రపంచంలోని ప్రతిఒక్క దేశం నేడు విదేశయాత్రికులను ఆకర్షించడానికి ప్రయత్నించుతున్నది. ఇండియాలో ఎక్కడలేని వింతలూ, వినోదాలు, కళాఖండాలు మనదేశంలో ఉన్నాయి. అజంతాగుహలు, టాజ్ మహల్, ఎర్రకోట, ఇంకా అనేక పురాతన ప్రదేశాలు విదేశీయులను ఆకర్షించగలవి ఉన్నాయి.

విహారకేంద్ర ప్రారంభోత్సవానికి ఇండియా ప్రభుత్వ రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ అలగేశన్ హాజరయ్యారు.

రక్షణశాఖ ఉద్యోగి సమాఖ్య నిర్మాణం

కాన్పూరు, మే 24

దేశంలోవున్న మూడు రక్షణశాఖ కార్మిక సంఘాల కార్యవర్గాలు ఇక్కడ సంయుక్తంగా సమావేశమై ఈ మూడు సంఘాలను కలిపి ఒకే అఖిలభారత సంఘంగా రూపొందించడానికి నిర్ణయించారు. ఈ విధంగా రూపొందిన సంఘం పేరు "అఖిల భారత రక్షణ శాఖోద్యోగుల సమాఖ్య". దీనికి శ్రీ మైత్రీబోసు అధ్యక్షులుగానూ, యస్. యం. జోషీ కార్యదర్శిగానూ ఎన్నిక అయ్యారు.

[illegible] ప్రకటించబడ్డ [illegible] 10 వ తేదీన ఒకరోజు లాంఛన ప్రాయపు సమ్మె చేయాలని పై ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

సంయుక్తమహారాష్ట్ర పథక నిర్మాణానికి కాంగ్రెసు నిర్ణయం

పూనా, మే 24

సంయుక్త మహారాష్ట్ర నిర్మాణానికి ఒక పథకాన్ని తయారు చేసే నిమిత్తం అన్ని రాజకీయపక్షాలవారి సహకారాన్ని పొందాలని మహారాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గంవారు తీర్మానించారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణానంతరం భాషారాష్ట్ర సమస్య పరిశీలనకు భారత ప్రభుత్వం నియమించనున్న కమిషనుకు వీరిపథకాన్ని అందిస్తారు.

మాజీ సైనికుల సంక్షేమ సంస్థ

పునరావాస శాఖామంత్రి అధ్యక్షతన స్థాపన

న్యూఢిల్లీ, మే 24

మాజీసైనికుల నిమిత్తం ఒక అఖిల భారత సంస్థ నేడు కేంద్రప్రభుత్వ పునరావాసశాఖ ఉపమంత్రి శ్రీ జె. కె. భాన్‌స్లే అధ్యక్షతన ఏర్పడింది.

సంస్థ ప్రధానకార్యాలయం ఢిల్లీలో ఉంటుంది. మాజీసైనికులకూ, వారి భార్యాలకు, చనిపోయిన సైనికులభార్యలకు, బిడ్డలకూ, వారిపై జీవనానికి ఆధారపడేవారికి అన్నివిధాలా సహాయపడేందుకు ఈసంస్థ పాటుపడుతుంది.

ఈ సంస్థ ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనచేస్తూ పంచవర్ష ప్రణాళికను అమలు జరపేందుకు మార్గాలన్వేషించడానికి త్వరలోనే ఒక మహాసభను జరపడానికి నిర్ణయించబడిందని తెలిపారు. ఈ సభకు దేశంలోని అన్ని ప్రాంతాల్లోని మాజీ సైనికుల ప్రతినిధులు హాజరవుతారు.

"సూర్యరశ్మి కుక్కర్లు"

న్యూఢిల్లీ, మే 24

సహజసంపద, శాస్త్రీయ పరిశోధనాశాఖ ఉపమంత్రి శ్రీ కె. డి. మాలవియా మే 27 వ తేదీన బొంబాయిలో సూర్యరశ్మి సహాయంతో వంటచేసుకోడానికి కొత్త కుక్కర్లను ఢిల్లీలోని జాతీయ శాస్త్రీయ పరిశోధనాలయంవారు తయారుచేశారు. వీటిని తయారుచేయడానికి ఇండియా ప్రభుత్వం ఒక బొంబాయి కంపెనీకి అధికారం యిచ్చింది. వీటిని తయారుచేయడానికి స్థాపించబడిన ఫ్యాక్టరీలో అన్నిఏర్పాట్లు పూర్తి అయినాయి. నెలకు 5000 కుక్కర్లు (పొయ్యిలు) ఈ ఫ్యాక్టరీ తయారు చేయగలదు.

ఈజిప్టులో బ్రిటిష్ కుతంత్రాలు

జనరల్ నజీబ్ ఖండన

కెయిరో, మే 24

ఈ వేళ ఈజిప్టు విప్లవ సమితి (మంత్రివర్గం) సమావేశంనుండి బయటికి వస్తూ, ప్రధాని జనరల్ నజీబ్ ఇలా అన్నాడు:

"ఈజిప్టు మంత్రివర్గంలో మార్పులు జరుగుతాయన్న వదంతులు వ్యాపిస్తున్నాయి. ఇది పూర్తిగా అసత్యం. ఈ వదంతులను బ్రిటిషువారే వ్యాపింపజేస్తున్నారు. దేశంలో అశాంతిని, అస్థిర భావాన్ని కలిగించేందుకే వారీ చర్యకు పూనుకున్నారు.

"బ్రిటిషువారూ, దేశంలోని వారి గుమాస్తాలూ ఈజిప్టుపై సాగిస్తున్న ప్రచ్ఛన్న యుద్ధంలో ఇదొక భాగం. ప్రధాన సమస్యలనుండి మా దృష్టిని మరలించకూడదని వారి ఉద్దేశం."

ఈజిప్టులో రాజులపాలన సమాప్తయి, రిపబ్లిక్ ప్రభుత్వం ఏర్పడడం గురించి చెబుతూ "అది తప్పనిసరిగా జరుగుతుందని అందరికీ తెలిసిన విషయమే. కాని అది ఇప్పుడే జరుగదు" అని అన్నాడు.

సాయుధ సంఘర్షణలు

సూయజ్ ప్రాంతంలో ఇస్మాలియా వద్ద, బ్రిటిష్ సైనికులకోసం ప్రత్యేకంగా ఉద్యోగంపనిచేసిన మూడు మంచినీటి సప్లయి కేంద్రాల్లోకి కొంతమంది ఈజిప్టువ్యక్తులు జొరబడ ప్రయత్నించారని తెలుస్తున్నది. మూడుచోట్ల యుద్ధాలు జరిగాయి.

మూడుచోట్లా, అక్కడ కాపలా వున్న బ్రిటిష్ సైనికులకు, ఈజిప్టియన్లకుమధ్య కాల్పులుజరగడం, వచ్చిన ఈజిప్టియన్లు పారిపోవడం జరిగింది. ఎవ్వరూ గాయపడలేదు.

చిత్ర నిర్మాణానికి బహుస్వల్ప వ్యయం

జపాను పర్యటించివచ్చిన దక్షిణదేశనిర్మాత వివరణ

మద్రాసు, మే 24

జపాన్‌లోనూ, ఇతర దూరప్రాచ్య దేశాలలోనూ, యిటీవల పర్యటించి వచ్చిన చిత్ర నిర్మాత శ్రీ ఏ. వి. మెయప్పచెట్టియార్ నేడిక్కడ మాట్లాడుతూ, జపాన్‌లో స్టూడియోలు నిరాడంబరంగా పనిచేస్తాయని, ఒకస్టూడియోలో ఒకేసారి 5 చిత్రాలు తయారు చేయబడుతున్నప్పటికీ, యెట్టి గందరగోళం లేకుండా పనిజరిగిపోతుందని అన్నారు. స్టూడియోలలోఅట్టహాసంగా పరికరాలు అలంకారాలు కనిపించవన్నారు.

జపాన్‌లో 5 స్టూడియోల్లో ఏటా 250 సినిమాలు తయారు చేయబడతాయని, సగటున చిత్రానికి 60 వేల రూపాయలు ఖర్చు అవుతుందని చెట్టియార్ తెలిపారు. చిత్రాల పొడవు తక్కువగా వుండి సుమారు 8 వేల అడుగులకు మించకపోవడంవల్లా, "తారల పద్ధతి" లేకపోవడంవల్లా, వెనుకటితో, కాగితాలతో సెట్టింగులు తయారు చేయడంచేత ఖర్చు తక్కువ అవుతుందన్నారు. జపాన్‌లో ఒకే భాష వుండటం వల్ల దేశంలోని 1200 హాల్సులో ఒకవారమోరెండువారాలో ఒకే సినిమా చూపబడుతుందని కూడా వెల్లడించారు.

అమెరికన్ సైన్యాలు అనేక సంవత్సరాలు జపాన్‌ను ఆక్రమించినప్పటికీ, అమెరికన్ చిత్రాలు పెద్దగా ప్రజాదరణ సంపాదించలేదని పెద్దనగరాలలో మాత్రమే వాటిపై కొంత మోజువుందని చెట్టియార్ పేర్కొన్నారు. ఏటా ఒక భారతీయ చిత్రం దిగుమతికి అనుమతి ఇవ్వడానికి జపాన్ ప్రభుత్వం నిశ్చయించిందని జపాన్ భావ వివరణతో భారత చిత్రాలు పంపుతే అవి ప్రజాదరణ పొందవచ్చునని అన్నారు.

విజయవాడలోనే రాజధాని

ఏలూరు ప్రజా నాట్యమండలి తీర్మానాలు

ఏలూరు, మే 24

నేటిదినం శ్రీ కె. రమణగారధ్యక్షతన, ఏలూరు పట్టణ ప్రజా నాట్యమండలి సమావేశం జరిగింది. మండలి కార్యదర్శి శ్రీ రమణమూర్తిగారు కళల ప్రయోజనం గురించి ప్రసంగిస్తూ సుస్థిర శాంతిని స్థాపించేందుకు అభ్యుదయ కళాకారులు శ్రమించవలెనని, యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ వివిధ కళారూపాలను ప్రదర్శించవలెనని నుడివారు. సభా ప్రారంభంలో స్టాలిన్, గోట్వాల్డు, కె. టి. పా. పొట్టి శ్రీరాములుగార్లకు జోహార్లు అర్పించారు.

ఆంధ్రరాష్ట్ర రాజధానిగా విజయవాడనే అంగీకరిస్తూ హైకోర్టును రాయలసీమలో స్థాపించవలెననికోరుతూ ఆంధ్ర శాసనసభ్యులను అందుకనుగుణమైనచర్యలనుతీసుకోవలెనని అభ్యర్థిస్తూ సభవారు తీర్మానించారు.

తెలంగాణా రైతుబిడ్డలపై ఊరిశిక్షలను రద్దుచేయాలని, రాజకీయ ఖైదీలను విడుదలచేసి కేసులను ఉపసంహరించుకోవలెనని, మరి ఒక తీర్మానంలో కోరబడింది. గంగిరేసిన రచించిన 'ఎర్ర జండాలు,' సుంకర, వాసిరెడ్డిగార్ల "మాభూమి" గ్రంథాలపైవున్న నిషేధాన్ని తొలగించవలెనని, ఆ యాప్రభుత్వాలను కోరుతూ సభలో తీర్మానించబడింది. (వి. వి.)

భట్లమగుటూరు

పశ్చిమగోదావరిజిల్లా భట్లమగుటూరులో 22 వ తేదీ రాత్రి భట్ల రాజసంఘ సమావేశం జరిగింది. సమావేశంలో డాక్టర్ గాదిరాజు కోటంరాజు, శ్రీ చక్రాల తిరుపతిరాజు మొదలగువారు పాల్గొన్నారు. తణుకు తాలూకా భట్లరాజ సంఘ స్థాపనకు ఒక కమిటీ నియమించబడింది.

రాజధాని నిర్ణయంలో పాటించవల్సిన సూత్రాలు

ఏదృష్టితో చూచినా విజయవాడే రాజధాని కాదగునని వివరణ

ఆంధ్ర రాజధానికి తగిన స్థలాన్ని నిర్ణయించడంలో పాటించవలసిన మూల సూత్రాలను గురించి శ్రీ కొత్తా మోహన రామశాస్త్రిగారు ఈ వ్యాసంలో వివరించారు. విశాఖపట్టణం, విజయవాడలలో రాజధానిగా ఏది నిర్ణయించదగునో తమ మూలసూత్రాలు ఆధారంగా తర్కించారు.

ఆంధ్ర రాజధాని స్థలనిర్ణయ సమయం దగ్గరపడింది. స్థలనిర్ణయం ఆంధ్ర శాసన సభ్యుల చేతులలోనే వుంది. ప్రజల యోగక్షేమాలను దృష్టిలో వుంచుకొని నాకు తోచిన సలహా ఇస్తున్నాను.

ఏదైనా ఒక సమస్యపై నిర్ణయించేయపోయే టప్పుడు మూలసూత్రాలను దృష్టిలో వుంచుకోంటామనేది విజ్ఞులందరికీ తెలుసు. కాని రాజధాని వంటి ముఖ్యసమస్యపై మూలసూత్రాలని చెప్పబడేవానిలో కొన్నింటినైనా పాటించకుండా 'మా వూరం టే మావూరు'ని అంటున్నారు. ఇది విజ్ఞత అని గాని, న్యాయం అని గాని అనిపించుకోదు.

రాజధాని స్థలనిర్ణయం చేయబోయే ముందు ఈ క్రింది 8 మూలసూత్రాలను దృష్టిలో వుంచుకోవాలని కోరుతున్నాను.

మూల సూత్రాలు

(1) రాజధాని నగరం కట్టడానికి అనువైన విశాలప్రదేశం (2) రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు మధ్యలో వుండి సౌకర్యవంతమైనదిగా వుందా? (3) తేలికగా నిరంతరం లభ్యమయ్యే మంచినీటి సౌకర్యం (4) తక్కువ ఖర్చులతో ఆహారధాన్యాలు చేరవేసుకోగలమా? (5) భవన నిర్మాణానికి కావలసినరాయి, సున్నము, ఇసుక, సిమెంటు వగైరా ప్రధాన ముడిపదార్థాలు సమీపంలో లభ్యాలా కావలవా? (6) రాజధానిగా నిర్ణయించబోయే స్థలం ఇంతకు పూర్వమే అభివృద్ధి చెందినదా? (7) అక్కడ ఓడరేవు వున్నదా? (8) శీతోష్ణ పరిస్థితులు.

పైన పేర్కొన్న సూత్రాలను దృష్టిలోపెట్టుకుని రాజధాని స్థలాన్ని చేసేయత్నాలే, ఈ సౌకర్యాలన్నిటినీ సమకూర్చి స్థలం ఆంధ్రదేశములో ఒక్కటే కానరాదు; కాని భారతంలో ఏ కొన్ని ముఖ్య సౌకర్యాలైనా కలిగివున్న స్థలాన్ని మాత్రమే మనం రాజధానిగా తర్కించాల్సి వుంటుంది. రాజధాని నగరానికి విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి, రాయలసీమలోని మరికొన్ని పట్టణాలు ప్రతిపాదించ బడుతున్నాయి.

విశాఖపట్టణంలో ప్రధాన సౌకర్యాల లోపం

విశాఖపట్టణం సంగతి ముందు తేల్చుకొందాం. అది ఒక పెద్ద ఓడరేవు; విశ్వకళాపరిషత్తు భవనాలు వున్నాయి; చక్కని శీతోష్ణస్థితి దానికి అనువైవుంది; మంచి నగరమని చెప్పడంలో సందేహంలేదు. కాని నేను పైన పేర్కొన్నట్లు, భావి రాజధానీ నగరానికి ప్రధానంగా అమరవలసిన మంచినీరు, ఆహార సమృద్ధి, ఇళ్ళరవతి అవటులభించదు, భౌగోళికంగా చూచినప్పటికి, అది రాష్ట్రానికి ఒక మూలగా వుండిపోతుంది.

ఈ సందర్భంలో ఆంధ్ర శాసన సభ్యులను శ్రీబాగ్ ఒడంబడికను మన్నించవలసిన సమస్య ఎదుర్కొంటుంది. ఆ ఒడంబడిక ప్రకారం రాయలసీమలో రాజధాని లేదా హైకోర్టుగాని ఏర్పాటు చేయాలి. కాని ఆ ఒడంబడిక ఏ నిష్పత్తి విభాగం ప్రకారం రూపొందించబడిందో తెలియదు. ఏది ఎలావున్నా, రేపు ఏర్పడనున్న రాష్ట్రం ఆంధ్రులందరికీతల్లివంటిది. పైన పేర్కొన్న మూల సూత్రాలను దృష్టిలో వుంచుకొంటే, తిరుపతితో సహా రాయలసీమలో రాజధానికి తగిన పట్టణమంటూ లేనేలేదు. కాని రాయలసీమలో హైకోర్టు ఏర్పరచడం ద్వారా శ్రీబాగ్ ఒడంబడికను మన్నించవచ్చు.

పోతే విజయవాడను గురించి తర్కించుదాము. [illegible] ఆంధ్రప్రదేశములోని [illegible] విజయవాడలో ప్రధాన సౌకర్యాలతో ఎక్కువభాగం [illegible] కాయి. భౌగోళికంగా ఈ నగరం ఆంధ్రదేశం నడిబొడ్డులోవుంది. ఇప్పటి నుండి అన్ని మూలలకు [illegible] సౌకర్యాలు ఇప్పటికే ఆరంభమవుతున్నాయి. నగరం ప్రక్కనే జీవనది కృష్ణ ప్రవహిస్తున్నది. ఐదుమైళ్ళ దూరంలోనే, కావలసినంత రాయి, సున్నం, సిమెంటు, దొరకుతుంది. నదీ గర్భం నుండి ఇసుక సప్లయి అవుతుంది. మెట్ట వాణిజ్య పంటలు పండే గుంటూరుజిల్లా ఒక ప్రక్కన, మాగాణి పంటలతో ఓలలాడే కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలు వేరొక ప్రక్కన వున్నాయి.

విజయవాడ ప్రాధాన్యత

ఇక్కడ ఆహారం సమృద్ధి. థర్డ్ క్లాస్ స్టేషన్, హైడ్రో ఎలక్ట్రిక్ సిటీ సబ్ స్టేషన్‌లు వున్నాయి. వీని ద్వారా పండ్లు, కూరగాయల తోటలు విశేషముగా అభివృద్ధి అవుతున్నాయి. రాష్ట్రములో ఎక్కువ రెవిన్యూ ఆదాయం పొందుతున్నది విజయవాడ నగరం ఒక్కటే. ఇప్పటి రెండు సిమెంటు ఫ్యాక్టరీలు, రెండు ఐసు ఫ్యాక్టరీలు, వున్నాయి. దగ్గరలోనే ఒక పంచదార ఫ్యాక్టరీవుంది. వెంటనే ఆఫీసులు పెట్టుకోవాలన్నా, సమీపంలోనే భవనాలు లభ్యమవుతాయి. విమానాశ్రయం, ఆలిండియా రేడియో కేంద్రం వున్నాయి. ఈ హంగులన్నీ విజయవాడకు సమకూరి వుండటంచేత, రాజధాని నిర్మాణంలో ఏర్పడే ఆర్థిక ఇబ్బంది చాలా మటుకు తగ్గిపోతుంది.

విజయవాడలో ఎండలు తీవ్రంగా వుంటాయనే మాట పెద్ద లెక్కలోకి తీసుకోలేనిది. [illegible] ఆంధ్రప్రదేశం లోని [illegible] విజయవాడ ఎండ తీవ్రతలు హాస్యతీ ఈ అభిప్రాయం ఒకటి కాదని తేలుతుంది. నిర్యుచ్ఛక్తి మన్నకు సౌకర్యాలు ఏర్పడిన ఈ యుగంలో ఎండతీవ్రతను తగ్గించడం కష్టమైన పనేమీ కాదు.

1953 మే 27 బుధవారం
విజయ సంవత్సర
నిజ వైశాఖ శుద్ధ
చతుర్దశి రా. 9-29
విశాఖ రా. 2-22

తెమ్మెలు

యూర్పుగోదావరి జిల్లాబోర్డుకు స్పెషల్ ఆఫీసరు

మహాశయా!

1953 ఏప్రిల్ 4 వ తేదీని

జగ్గయ్యపేట కమ్యూనిస్టులపై కేసులు

పంచాయితీబోర్డు అధ్యక్షునితో సహా 15 మందిపై

జగ్గయ్యపేట, మే 25

ఇటీవల జగ్గయ్యపేట (కృష్ణా) పంచాయితీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెసువాదులు కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుపై దాడి చేసిన ఉదంతాన్ని అవకాశంగా తీసుకుని ప్రభుత్వం 15మంది కమ్యూనిస్టులపై కేసులు బనాయించింది. పంచాయితీ బోర్డు అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ సామినేని విశ్వనాథం గారు, మరి ఆయిదుగురు సభ్యులు, ఐక్య కమిటీ సభ్యులు 9 గురు ఇందులో యిరికించబడ్డారు.

మోటారు కార్మికుల ఆకస్మిక తొలగింపు

జగ్గయ్యపేట, మే 25

జగ్గయ్యపేట నుండి నూర్యారావుపేట పోయే 15 బస్‌లపై 1½ ట్రిప్పులు బదులు ఒక ట్రిప్పు మాత్రమే నడుపుటకు యజమానులు నిర్ణయించి, ఎట్టి నోటీసు లేకుండా కార్మికులను నిరుద్యోగానికి గురిచేశారు. వీరందరికి 3 సంవత్సరాలు పైగా సర్వీసు ఉన్నది.

బస్ ట్రిప్పులు తగ్గించుటవలన ప్రయాణీకులు క్రిక్కిరిసి పోయి, చాలా అసౌకర్యాలకు గురి అవుతున్నారు. అటు ప్రజలను ఇటు మోటారు కార్మికులను ఎంతో అన్యాయానికి గురిచేసినయజమానులచర్యపట్ల ప్రభుత్వం వెంటనే జోక్యం కల్గించుకొని తగు న్యాయం కల్గించవలసిందిగా కార్మికులు కోరుతున్నారు.

అనకాపల్లి మోటార్ కార్మికుల దుస్థితి

సంఘ స్థాపనకుకూడా యజమానుల అడ్డంకులు

అనకాపల్లి మే 22

బస్ కార్మికులలో నిరుద్యోగ తీవ్రతను అవకాశంగా తీసుకొని అనకాపల్లి బస్‌యజమానులు చాల తక్కువ జీతాలిస్తున్నారు. డ్రైవర్లకు జీతాలు రు20/- నుండి రు 30/- జీతాలు రు 1-8-0 మాత్రమే యిస్తున్నారు. కండక్టర్లకు, క్లీనర్లకు అసలు జీతాలేలేవు. టోలాలు మాత్రమే ఇస్తున్నారు. బస్‌ఓవర్‌లోడు చేయటం, తత్పర్యవసానంగా వచ్చే కేసులు, శిక్షలు కార్మికులు అనుభవించటం, లైసెన్సులు పోగొట్టుకోవడం పరిపాటి అవుతున్నది. డ్రైవర్లకు రు 50/, రు 60/ జీతాలు ఇస్తున్నట్లు పుస్తకాల్లో సంతకాలు చేయించుకోవటం, ఈ విధంగా ఎవరు సంతకంచేస్తే వారికేపని యివ్వటం జరుగుతున్నది. ఇక కార్మికులకు న్యాయంగా యివ్వవలసిన కనీస సౌకర్యాలు దుస్తులు, సెలవులు మొ॥ అసలు లేనేలేవు. సరికదా సంఘం స్థాపించుకోటానికి కార్మికులు ప్రయత్నిస్తే అనేక విధాల బెదరించి యజమానులు సంఘం పెట్టుకోనీకుండా చేస్తున్నారు. అయినప్పటికీ అనకాపల్లి మోటారు కార్మికులు ఈ అన్యాయాలను ఎదిరించి సంఘం స్థాపించుకొని, తమ న్యాయమైన కోర్కెలు సాధించటానికి కృషి చేస్తున్నారు. (వి. వి.)

మలయాలో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల రాక్షస చర్యలు

ఒక్కటి విద్యార్థుల నిరసన

శ్రీరంగం, మే 26

టెక్కలి విద్యార్థి సంఘం బహిరంగ సభ సమావేశం 21 వ తేదీన జరిగిన సందర్భంలో మలయా స్వాతంత్ర్య పోరాటాన్ని రక్తంలో ముంచుతున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వైఖరిని నిరసిస్తూ ఒక తీర్మానం చేశారు.

టెక్కలి తాలూకాలో పంటలు పోయినందున కరువు ప్రాంతంగా ప్రకటించాలని, చౌక డిపోలు స్థాపించాలని, పరీక్షలలో విద్యార్థులను అధిక సంఖ్యాకులుగా ఉత్తీర్ణులు చేయాలని తీర్మానాలు చేశారు.

మే 31 వ తేదీన నౌపాడాలో వైజ్ఞానిక ప్రదర్శనలు జరపాలని నిశ్చయించారు.

చదవండి

సోషలిస్టుపార్టీ సిద్ధాంతాలు - ఆచరణ

— అజయఘోష్ వెల : 0-10-0.

తెలంగాణ

జనగామ తాలూకాలో కరువు పరిస్థితులు

నీటి వనరుల మరమ్మతులో ప్రభుత్వ నిర్లక్ష్యం

జనగామ, మే 18

"జనగామ తాలూకా అనావృష్టి ఫలితంగా తీవ్రమైన కరువుకు గురిఅయింది. పని పాటులులేక ప్రజలు వలస పోతున్నారు. అయినా ప్రభుత్వం చెరువు కుంటలు మరమ్మతుచేసి పనులు కల్పించడంలేదు. కరువుస్థితి గమనించి పన్నులు, లెవీలు మాఫీ చేయడంలేదు." — అని ఈ నెలలో తాలూకాలో పర్యటించి వచ్చిన శ్రీ ఎ. సోమయ్యగారు ప్రకటిస్తున్నారు.

శ్రీ సోమయ్యగారు ఈ మధ్యనే 3½ సంవత్సరాల రహస్య జీవితం వదలి బహిరంగంగా వచ్చారు. వస్తూనే ప్రజా నీకంలో తమ సేవా కార్యక్రమాన్ని ఆరంభించారు.

వారు ఇంకా ఇల్లాగ ప్రకటిస్తున్నారు;

"జనగామ తాలూకాలో గడిచిన 3 ఏళ్ళ నుండి వర్షాలులేవు. ఉన్న చెరువు కుంటలు మరమ్మతులు లేక ఎప్పుడేనా ఓచినుకుపడ్డా నిలవబడే ఆస్కారం లేకుండా పోయింది. ఇంచుమించు 2 వేల ఎకరాల మాగాణిభూమి నేడు పడావాపడి పోయింది.

"అప్పుడప్పుడు కొద్దికొద్దిచినుకులకు ఆశపడి రైతులు ఈ ఏడాది మూడు నాలుగు మార్లు విత్తనాలు పోశారు. తర్వాత మరల వర్షంలేక అన్నిమార్లూ పైరులు పోయాయి. విత్తనాలు ఇన్నిమార్లు పోయడానికై చాల హెచ్చు నాములకు వర్తకుల నుంచి రైతులు అప్పు తెచ్చుకొని రుణాలలో మునిగిపోయారు.

"వ్యవసాయ కూలీపేటలు కూలి దొరకక ఇంచుమించు ఖాళీ అవుతున్నాయి. పొట్టచేతబట్టుకొని కుటుంబాలకు కుటుంబాలు వలసపోతున్నాయి.

"అయినా ప్రభుత్వం పన్నులను గాని, లెవీగానిమాఫీచేయక నిర్బంధంగా వసూలు చేస్తూంది.

"చెరువుల మరమ్మతుకు, ముఖ్యంగా నాగులచెరువు మరమ్మతుకుపిడబ్ల్యూడి. మంత్రికి పెట్టుకున్న దరఖాస్తులు నిరుపయోగం అయినాయి. నాగులచెరువు మరమ్మతుచేయిస్తానని ఆయన ఇచ్చిన హామీకై కూడా నిలువలేకపోయింది. వర్షాకాలంవస్తూంది. ఇంతవరకు మరమ్మతు ప్రారంభం కాలేదు.

కరువుప్రాంతం

"ఏప్రిల్ నెలలో జనగామతహసీలుదారు అధ్యక్షతక్రింద సమావేశమయిన తాలూకా సప్లయికమిటీ ఇప్పుగూడెం ప్రాంతాన్ని కరువుప్రాంతంగా ప్రకటించాలని తీర్మానించింది. ఆ తీర్మానాన్ని కూడా ప్రభుత్వం ఆమలు జరుపడం లేదు."

ముందడుపల్లి చెరువు కట్ట మరమ్మతులు

ఖర్చు తగ్గించుటకై 200 ఎకరాలు పడావాపెడుతున్నారు

దమ్మపేట, మే 18

పాల్వంచ తాలూకాలోని ఆకినపల్లి దగ్గరవున్న ముందడపల్లి చింతలచెర్వు క్రింద 220 ఎకరాలుసాగుఅవుతూండేది. దానిక్రింద మరో అయిదు కుంటలున్నాయి. వానిద్వారా మరో 150 ఎకరం సాగవుతూండేది. 5 ఏళ్ళక్రితం చెరువుకు గండిపడింది. దానిని బాగు చేయడానికి అంచనాలు 40 వేల రూపాయలవుతుందని అంచనావేశారు. ప్రజాందోళన ఫలితంగా ప్రభుత్వం చెరువు మరమ్మతుకు పూనుకొంది. కాని 20 వేలు మాత్రమే శాంక్షన్ చేసింది. మరమ్మతులు ఈ 20 వేలలో పూర్తి కావడానికై చెరువుకట్ట పొడుగును తగ్గించి, మెరక తూము నిర్మాణానికే చెరువు క్రింద సాగుయోగ్య భూములలో 50 ఎకరాలకు నీటిపారుదల లేకుండా చేశారు. అదిగాక చెరువుక్రిందవున్న 5 కుంటలకు నీరు ఇక మీద పారకుండా పోతూంది. ఈ విధంగా 20 వేల రూపాయలతో సం 200 ఎకరాల పంటను ప్రభుత్వం నాశనం చేస్తూంది. వెంటనే పూర్తి సొమ్ము శాంక్షన్ చేసి చెరువును పూర్తిగా మరమ్మతు చేయాలని దమ్మపేట రైతుసంఘం ఆందోళన చేస్తూంది.

సుల్తానాబాద్ తాలూకా రైతు మహాసభ

ఏడువేలమంది ప్రజలతో దిగ్విజయంగా సమాప్తి

సుల్తానాబాద్, మే 22

కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ తాలూకా ప్రథమ రైతు మహాసభ మే 19, 20 తేదీలలో పెద్దపల్లిలో జరిగింది. రెండు రోజులు కూడా ప్రదర్శనలు, బహిరంగ సభలు, వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి. శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (జిల్లా రైతు సంఘాధ్యక్షులు), ఎ. రాజ్ రెడ్డి ఎమ్. ఎల్. ఏ., అఖ్తర్ హుసేన్ (ఆవాం పత్రిక మేనేజింగ్ ఎడిటర్) గార్లు సభలలో ఉపన్యసించారు.

19 వ తేదీ సభకు 25 వందలమంది, 20 వ తేదీ సభకు 7 వేలమందివచ్చారు. రెండవ రోజున సభకు 15 వందల వరకు స్త్రీలు వచ్చారు.

ఈ సంవత్సరం రైతుసంఘాధ్యక్షులుగా ఎన్నికో బడిన శ్రీ ఎల్. ముత్తయ్య ఆ నాటి సభలో మాట్లాడారు.

దక్షిణ ప్రదేశ్ రాష్ట్ర నిర్మాణము

ఆంధ్ర రాజధాని తగువుకు నిమ్నజాతి నాయకుని వింత పరిష్కారం

హైద్రాబాద్, మే 23

నూతనంగా ఏర్పడబోతున్న ఆంధ్రరాష్ట్రానికి రాజధాని విషయంలో తగువులు తెగడంలేదు గనుక, ఆ 12 జిల్లాలనూ హైద్రాబాద్ రాష్ట్రానికి చేర్చి "దక్షిణప్రదేశ్" రాష్ట్రంగా నిర్మించాలనీ, ఆంధ్రులదే అయిన హైద్రాబాద్ రాజధానిగా వుంటుందికనక రాజధాని సమస్య కూడా పరిష్కారం అయిపోతుందనీ హైద్రాబాద్ షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ జె. హెచ్. సుబ్బయ్య ఎం. పి. గారాక ప్రకటన చేస్తున్నారు.

నవ్యాంధ్రరాష్ట్రి రాజధాని నిర్ణయం చర్చలలో పడిందిగనక తెలుగుజిల్లాలలో వుండి తెలుగు వాళ్ళ నగరం అయిన హైద్రాబాద్‌ను రాజధానిగా ఎన్నుకోమని వారు ఆంధ్ర శాసనసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నారు. హైద్రాబాద్‌ను గాక మరొక నగరాన్ని ఎన్నుకోవడంకూడా ఆంధ్రులకు అప్రతిష్ఠ అని శ్రీ సుబ్బయ్య అన్నారు.

అయితే హైద్రాబాద్ రాష్ట్రాన్ని విభజించి తెలంగాణాను ఆంధ్రలో చేర్చడం అంటే దేశాన్ని భాషా రాష్ట్రాలుగా విభజించివేయడం అనే పెద్ద సమస్యను ఎదుర్కోవలసి వస్తుందని చెప్పుతూ, ఆ ఇబ్బందినుంచి తప్పించుకోనేటందుకు సమ్యాంధ్ర రాష్ట్రంగా ఏర్పడబోయే జిల్లాలను హైద్రాబాద్‌లో చేర్చివేయడంఉభయ తారకంగా వుంటుందని శ్రీ సుబ్బయ్యగారు తెలిపారు. అటు ఆంధ్రుల విశాలాంధ్ర నిర్మాణవాంఛా తీరుతుంది. ఇటు హైద్రాబాద్ ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. అని ఆయన సలహా యిచ్చారు.

ఈ నూతన రాష్ట్రాన్ని "దక్షిణ ప్రదేశ్" పేరుతో "ఎ" తరగతి రాష్ట్రంగా చేయాలనీ, భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం రాజధాని నగరాన్ని దక్షిణానికి మార్చుకోవాలంటే కూడా ఏ అభ్యంతరం వుండదనీ, అవసరాలాన్నీ తగుంటాయనీ శ్రీ సుబ్బయ్యగారు చెప్తున్నారు. [ఎ. ఎస్. ఎస్.]

ఏడు కొండలవాడా, కార్మికులశ్రమ నిలువుదోపిడీచేయకు!

తిరుపతి బస్ కార్మికుల ఆందోళన

తిరుపతి, మే 22

తిరుపతి వెంకటేశ్వరస్వామికి 20 బస్‌లు, 11 లారీలు, 3 కార్లు వున్నాయి. వీటివలన స్వామికి నెలకు సుమారు లక్షరూపాయిలు ఆదాయం వస్తుంది. దిగువ తిరుపతి నుండి కొండమీదకు ప్రతి డ్రైవరూ ఉదయం 6 గంటల నుండి, రాత్రి 10 గంటల వరకు మూడుసార్లు క్రిందికి పైకి 90 మైళ్లు బస్‌లు నడపాలి. కొండ రోడ్డు వందలకొలది అతి క్లిష్టమైన మలుపులతో నిండి వుంటుంది. ఈ ప్రమాదకరమైన కొండరోడ్డులో విశ్రాంతి లేకుండా మూడు ట్రిప్పులు నడపడం బహు ప్రయాసకరమనీ, చాల కష్టంగా వుందనీ డ్రైవర్లందరూ దేవస్థానం అధికారులకు అనేక దఫాలు విన్నవించుకున్నారు. కాని ఫలితంశూన్యం. బస్ డ్రైవర్లకు నెలకు ఇస్తున్న జీతం రు 50/- లు. 20 బస్‌ల మీద నెలకు వచ్చే ఆదాయం 40 వేల రూపాయలు. తమ శ్రమను 'నిలువు దోపిడీ' చేయవద్దని, కనీసం నెలకు రు100/-లు జీతం యివ్వాలనీ కార్మికులు ఆందోళన చేస్తున్నారు.

(ని. వి.)

తిరుపతి బస్ కార్మికుల కనీస కోర్కెలు

తిరుపతి, మే 22

తిరుపతి బస్ కార్మికులు ఈదిగువ కనీస కోర్కెలు అంగీకరించవలసిందిగా దేవస్థానం అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ప్రతి డ్రైవరుకు రోజుకు రెండు ట్రిప్పులు మాత్రమే నడుపుటకు అనుమతించాలి. (2) డ్రైవర్ల సంఖ్య పెంచి విశ్రాంతి యివ్వాలి. (3) ఉదక మండలం మొదలైన కొండ ప్రదేశాలలోని బస్ డ్రైవర్లకు యిస్తున్నట్టుగా నెలకు రు. 100 ల జీతం యివ్వాలి. (4) చలికాలం ఉన్నిదుస్తులు యివ్వాలి.

దక్షిణాదికి బియ్యం ఎగుమతికి ఆపుచేయాలి

కాకినాడ బహిరంగసభలో హెచ్చరిక

కాకినాడ, మే 22

జిల్లాలోని ప్రజలు తిండిగింజలకు కటకటలాడుతూంటే వేలాది బస్తాల బియ్యం దక్షిణాదికి ఎగుమతి చేస్తున్నందుకు నిరసించుతూ స్థానిక సాంబమూర్తి పార్కులో 20 వ తేదీన జరిగిన ఒక బహిరంగసభలో తీవ్రంగా విమర్శించబడింది. సభకు మున్సిపల్ చైరమన్, కమ్యూనిస్టు నాయకులు అయిన శ్రీ సి. వి. కె. రావుగారుఅధ్యక్షత వహించారు. కుంచంధర 3-4-0 అమ్ముతున్నదని అందుచేత చౌక డిపోలు ద్వారా బియ్యం ప్రజలకు సరఫరా జేయాలని, శ్రీ సి. వి. కె. రావుగారు హెచ్చరించారు. శ్రీ హన్నాడ సుబ్బారావు, అంజనేయులుగార్లుకూడా సభలో మాట్లాడారు.

నీరాకు అనుమతి

జగ్గయ్యపేట కల్లుగీత కార్మికుల వినతి

జగ్గయ్యపేట, మే 22

విజయవాడ తాలూకాకు యిచ్చిన విధంగానే ఇటీవల నూజివీడుతాలూకా గ్రామాలకు కూడా నీరా ఉత్పత్తికి ప్రభుత్వం అనుమతి యిచ్చిందనీ, అందుచేత జగ్గయ్యపేట సబ్ డివిజన్‌లోని కల్లుగీత పనివారికికూడా పై విధంగానే నీరాఉత్పత్తికి అనుమతి యివ్వవలసిందనిజిల్లా కలెక్టరును, డేవలెప్‌మెంట్ ఆఫీసరును కోరుతూ జగ్గయ్యపేట కల్లుగీత పనివారు విజ్ఞప్తి సమర్పించారు.

విజయవాడ విశేషాలు

పట్టణ యువజనసంఘ కార్యవర్గ సమావేశం

విజయవాడ, మే 25

స్థానిక యువజనసంఘ కార్యవర్గ సమావేశం యీనెల 23 వ తేదీన శ్రీ యస్. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

పట్టణంలో చౌకడిపోలు నెలకొల్పి సరసమైన ధరలకు ఆహారధాన్యాలు సరఫరాచేయాలనీ, తెలంగాణా నాయకుల ఉరిశిక్షలు రద్దుచేయాలనీ, విజయవాడను రాజధానిగా నిర్ణయించాలనీ మొదలయిన తీర్మానాలు సమావేశంలో ఆమోదించారు.

ఇండియాకు జాన్ ఫాస్టర్ డలెస్ రాకను నిరసిస్తూకూడా తీర్మానించారు. జూన్ 18 వ పట్టణ అమరవీరుల స్మారక సభలు జరపాలని తీర్మానించారు.

కృష్ణమాచార్యులుగారి మరణానికి సానుభూతి సభ

ప్రఖ్యాత ఆయుర్వేద శాస్త్రజ్ఞులు ప్రతివాద భయంకర కృష్ణమాచార్యులుగారి మరణానికి సంతాప సూచకంగా మొన్న సాయంత్రం 6 గంటలకు రామమోహన లైబ్రరీలో రాజవైద్య వేమూరి శంకరశాస్త్రిగారి అధ్యక్షతను సంతాపసభ జరిగింది. కృష్ణమాచార్యులుగారి జీవిత విశేషాలను గురించి డాక్టర్ కంభంమెట్టు విష్ణువర్ధనరావు ప్రభృతులు ప్రసంగించారు. సభలో సంతాప తీర్మానం ఆమోదించారు.

ఢిల్లీ సత్యాగ్రహానికి రెండవ ఆంధ్ర జట్టు

ఢిల్లీలో జనసంఘం సాగిస్తున్న సత్యాగ్రహంలో పాల్గొనేందుకు యీనెల 22 వ తేదీన యిచ్చటనుండి శ్రీ పైడా సుబ్బరామయ్యగారి నాయకత్వాన 5 గురు సత్యాగ్రహులు ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

ఆంధ్ర కళాకేంద్రం కార్యవర్గ ఎన్నిక

స్థానిక ఆంధ్ర కళాకేంద్రం సర్వసభ్య సమావేశం మొన్న ఆదివారం రవీంద్ర స్టూడియోలో జరిగింది. శ్రీ బి. రమణయ్యగారిని అధ్యక్షులుగాను, వై. సుబ్బారావుగారు కార్యదర్శిగను మరికొందరిని కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకొన్నారు, వివిధ శాఖలకు మరికొందరిని డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు.

జూన్ నెలలో జరిగే ఆంధ్ర సాంస్కృతిక వారోత్సవాలలో పాల్గొనాలని సభలో నిర్ణయించారు.

వేదరాజ మెమోరియల్ ఫుట్‌బాల్ ఆటలఫైనల్సు

గత పక్షం రోజులుగా యిచ్చట జరుగుచున్న వేదరాజ మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్సు నిన్నటితో ముగిసాయి. రతన్‌సింగ్ మెమోరియల్ క్లబ్‌వారు ఫైనల్సులో విజయం గాంచారు. ఏలూరు బ్లాక్‌హ్యాట్సువారు రన్నర్సుగావచ్చారు.

ఆటలపోటీలు శ్రీ టి. నారాయణరావుగారు కార్యదర్శిగావుండి నిర్వహించిరి. శ్రీ కోకా విశ్వనాథంగారు రిఫరీగా పనిచేసారు. గెలుపొందినవారికి శ్రీ నూటీగారు బహుమతులుపంచారు.

ఆంధ్రరాష్ట్రి పత్రికా రచయితల సంఘ కార్యదర్శి

ట్రిచెంద్రంలో జరుగనున్న అఖిల భారత పత్రికా రచయితల మహాసభలో పాల్గొనేందుకుగాను ఆంధ్ర రాష్ట్రి పత్రికా రచయితల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లాది ఘనిభూషణ రావుగారు నిన్నరాత్రి యిచ్చటనుండి బయలుదేరి వెళ్ళారు.

కాకినాడ,సామర్లకోట పెద్దాపురంలకు నీటి సప్లయి

సామర్లకోట, మే 22

కాకినాడ, సామర్లకోట పెద్దాపురం పట్టణాలలో నీటి సరఫరా సమస్యను చర్చించుటకు సామర్లకోటలో ఇటీవల ఒక కన్వెన్షన్ జరిగింది.

కన్వెన్షన్‌లో చల్లా వెంకటసుబ్బారావు (పెద్దాపురం మున్సిపల్ చైర్మన్) ఉండవిల్లి నారాయణమూర్తి (సామర్లకోట పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు) సి. వి. కె. రావు (కాకినాడ మునిసిపల్ చైర్మన్) మాగంటి బాబునేడు కమ్యూనిస్టు ప్రాక్టర్సు అఫీసరు, విజయ ఫౌస్కర్, సామర్లకోట కన్వెన్షన్ కన్వీనరులతో ఒక సమన్వయ ప్రణాళిక అమలు జరుపుటకు కమిటీ నియమించబడింది.

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ మహాసభ సన్నాహాలు

తణుకు తాలూకా ప్రజల ఉత్సాహం: గ్రామగ్రామాన మహాసభ ప్రచారం

తణుకు, మే 25

ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ మహాసభ జూన్ 8 వ తేదీనుండి 14 వ తేదీ వరకు పశ్చిమ గోదావరిజిల్లా తణుకులో జరుగనున్నది. మహాసభకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. గ్రామ గ్రామాలలో మహాసభ గురించి ప్రచారం జరుగుతోంది. పెద్ద ఎత్తున విరాళాలు వసూలు కార్యక్రమం జరుగుతోంది. వీరువారనకుండా మహాసభకు ధన, వస్తు రూపేణా తోడ్పడటానికి అందరూ ఉత్సాహపడుతున్నారు.

ఏలేటిపాడు, ఐతంపూడి గ్రామాలలో ప్రతి రైతు, కూలీ మహాసభకు పావలా మొదలు బస్తాలకొలది ధాన్యం వరకు విరాళాలిచ్చారు. ఆరవల్లి గ్రామంలో అన్ని పక్షాల ప్రజలు ఒక కమిటీగా ఏర్పడ్డారు. మహాసభకు 7 రోజులకు ఒకరోజు ఖర్చు తాము భరించుతామని ఆహ్వాన సంఘానికి తెలియజేశారు. పెనుగొండలో 10 బస్తాల బియ్యం రు 1000/- వాగ్దానాలు యిచ్చారు. ఇదేవిధంగా రోజు రోజుకు గ్రామాలనుండి ఉత్సాహకరంగా ప్రజలువిరాళాలిస్తున్న వార్తలు ఆహ్వాన సంఘానికి చేరుతున్నాయి. అత్తిలి, తణుకు పట్టణాలనుండి వీధి నాయకులు బయలుదేరి గ్రామ గ్రామాలలో మహాసభ విశేషాలుగురించి సభకు రానున్న నాయకుల గురించి, ప్రజల కోసం ప్రాణాలర్పించిన విప్లవవీరుల త్యాగం గురించి గానం చేస్తున్నారు.

డాంగే, గోపాలన్‌ల రాక

మహాసభలో పాల్గొనే నిమిత్తం భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ డాంగే అరుదెంచుతున్నారు. ఇటీవలే చైనా, రష్యా జేశాలనుండి తిరిగి వచ్చిన పార్లమెంటు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ ఎ.కె. గోపాలన్ గారు కూడా సభకు ఆహ్వానించబడ్డారు.

మహాసభకు పంజాబ్, మధ్యప్రదేశ్ తమిళ నాడులనుండి సౌహార్ద ప్రతినిధులు వస్తున్నట్టు ఇంతవరకు వచ్చిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

గుంటూరులో రజకుల ఇబ్బందులు

500 మందితో కలెక్టరు వద్దకు రాయబారం

గుంటూరు, మే 23

రజక వృత్తికి కావలసిన చెరువులు, గుడ్డలు ఆరబెట్టుకొనుటకు కాళీ స్థలాలు మొదలైన సౌకర్యాలుకల్గించవలసిందిగా కోరుతూ గుంటూరు పట్టణంలోని రజకులు 500 మంది నిన్న ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టరు వద్దకు రాయబారం వెళ్ళారు. నీటి సౌకర్యం లేకపోవుటవలన అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదమున్నదని, కాళీ స్థలాలను దురాక్రమణచేసి స్వార్థపరులు ఇళ్లు కట్టి అద్దెలకిస్తున్నారని, యర్ర చెరువు, పిచికలగుంట చెరువు, కొండిపాడు చెరువు, వల్లచెరువు మొదలైన వాటిని వెంటనే బాగుచేయించాలని కోరారు. ఆంధ్రరాష్ట్రం వెనుకబడిన జాతులసంఘ కార్యదర్శి శ్రీ దేవరపల్లి మస్తాన్‌రావు గారు రాయబార వర్గానికి నాయకత్వం వహించారు.

బంజరు భూములను పేద హరిజనులకు సాగు కివ్వాలి

అంగర గ్రామహరిజనుల మెమొరాండం

అంగర, మే 23

నిన్నను రాజమండ్రి సబ్‌కలెక్టరు గారు ఆలమూరు గ్రామం వచ్చిన సందర్భమున అంగర గ్రామంలోని బంజరు భూములను స్థానిక హరిజనులు సాగు చేసుకొనుటకు పట్టా లివ్వవలసిందిగా కోరుతూస్థానికహరిజనుల సంతకాలతో నున్న మెమొరాండంను కలెక్టరుదారికి అందజేశారు. సబ్‌కలెక్టరుగారు మెమొరాండమును సానుభూతితో పరిశీలించి స్థానిక మేజస్ట్రేటుగార్ని అంగర వెళ్ళి బంజరు భూములను చూచి తగు తక్షణ చర్యలు తీసుకోవాల్సిందని చెప్పారు.

ఈ సందర్భంలోనే చౌకడిపోలను తెరవాల్సిందిగా కూడ కోరుతూ మరొక మెమొరాండం గ్రామ కమ్యూనిస్టుపార్టీ, చేనేత సంఘం తరపున సమర్పించబడెను. దానిని కూడ సానుభూతితో పరిశీలించి తగువర్యలు తీసుకుంటామని కలెక్టరు సమాధానం చెప్పారు.

గ్రామ కంఠంలోనున్న హరిజన యిళ్ళ స్థలాలకుకట్టుతూన్న పన్నులను రద్దుచేసి పట్టాలివ్వాల్సిందిగా కూడా కోరుతూ యిచ్చిన మెమొరాండంను సమాధానంగా ఆలోచించి తగు సహాయం చేస్తామని హామీ యిచ్చారు.

పడమర ఖండ్రిక గ్రామ హరిజనులు యిళ్ళ స్థలాల నిమిత్తం ఒకరోజు చొప్పున ఇరువది రూపాయలు చొప్పున ప్రభుత్వానికి డబ్బు కట్టియున్నారు. కాని యింతవరకు వారికి భూములిచ్చి యుండలేదు. యీ విషయంలో అనేక పర్యాయములు అర్జీలు పెట్టుకొన్నా లాభంలేదు అని వాపోయారు. యీ సందర్భంలోకూడా సబ్‌కలెక్టరుగార్కి కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు యీ విషయమై మెమొరాండం యిచ్చారు. కలెక్టరు సమాధానం చెప్పుతూ వెంటనే చర్య తీసుకోబడుతుందని అన్నారు.

రేడియో

మే 28 : గురువారం

విజయవాడ (357.1 మీటర్లలో)

ఉదయము : 7-0 (తె. వా); 7-15 మద్రాసు వలె; 7-30 మద్రాసు వలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం : 1-0 మద్రాసు వలె; 1-30 మద్రాసు వలె; 1-40 (హిం. వా.); 1-50 (తె. వా); 2-0 మద్రాసు వలె; 2-10 హిందీ పాఠం; 4-0వాద్యసంగీతం; సాయంత్రం: 5-30 ఈమని వెంకట రమణమ్మ; 5-50 యస్. వెంకట్రావు (వీణ); 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణము; 6-15 సంగీత శిక్షణ; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమము; 7-30 గానసుధ; 7-45 కాలచక్రము (వార్తా సమీక్ష) : ఎన్. వి. సుబ్బయ్య; 8-0 మద్రాసు వలె; 8-15 ఈమని వెంకట రమణమ్మ; 8-30 యం. వెంకట్రావు, వీణ; 9-0 (ఆం. వా); 9-15 గీతావళి : యస్. సి. నరసరాజు; 9-30 సమాప్తి.

మద్రాసు (బి) (270.3 మీటర్లలో)

ఉదయము : 7-0 (తె. వా); 7-15 ఉదయగానం; 7-30 జి.వి. కృష్ణమూర్తి; మధ్యాహ్నము : 12-0 కార్మికుల కార్యక్రమము; 12-30 నాగమణి; 1-0 గీతమాలిక; 1-30 (ఆం. వా); 1-40 గీతమంజరి; 1-50 (తె. వా); 2-0 దిల్లుబా; 2-10 హిందీపాఠము: 2-30 లలితా మహాత్మ్యం; 4-0 కె. ఆరావముదన్; 4-30 పాశ్చాత్య సంగీతం; సాయంత్రం: 5-30నాదస్వరం; 6-15 తిరువళ్ళువర్ (ప్రసంగం) : చల్లా రాధాకృష్ణ శర్మ; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 తిరువళ్ళువర్ (తమిళం); 8-15 రాగం, తానం, పల్లవి; 9-30 నాటిక (తమిళం); 9-45రామచంద్రన్; 10-0 శ్రోతలు కోరిన పాటలు; 10-30 సమాప్తి.

హైద్రాబాదు (411.0 మీటర్లలో)

ఉదయం: 7-0 (తె.వా); 8-0 (ఆం. వా); 8-15 (హిం.వా); 8-30 సుశీలా వ్యాపారి; 8-40 కుమార్ పీస్సే; 9-0 మహమ్మద్ గౌస్, సాధీ; మధ్యాహ్నం: 12-30 గూంజన్; 12-50 (మ.వా.); 1-0 శ్రీసంసార్; 1-30 వాద్యలహరి; 1-50 (తె.వా); సాయంత్రం : బాల వినోదం; 6-0 మహమ్మద్ గౌస్, సాధీ; 6-10 స్థానికప్రకటనలు; 6-15 కుమార్ పీస్సే; 6-35 మహమ్మద్ గౌస్, సాధీ; 6-45 గ్రామసీమ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ; 7-45 (క. వా);

కాంగ్రెస్ రాజ్యంలో కాంగ్రెస్‌వాది ఆత్మహత్య

సత్తెనపల్లి, మే 23

సత్తెనపల్లి తాలూకా కాంగ్రెసు సేవకుడు శ్రీ కందిగడ్డ నరసింహారావుగారు 21 వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీ పిరోజీ మందిరంలోని భావిలో దూకి మరణించాడు. కాంగ్రెసు ఉద్యమంలో ఉన్నకొద్దిఆస్తి పోగొట్టుకుని, అనేక రోజులుగ కుటుంబ పోషణకు చాల బాధపడుతూ, కడకు పెదతండ్రి మరణానంతరం ఉత్తర క్రియలు జరుపుటకుకూడ దమ్మిడీ లేక నరసింహారావుగారు ఈ ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన వ్రాసిపెట్టిన ఉత్తరంవలన తెలుస్తోంది. నరసింహారావుగారు 1942 ఆగస్టు ఉద్యమము సందర్భములో సంవత్సరం జైలు శిక్ష అనుభవించారు. అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి కొన్నాళ్ళు జిల్లా కాంగ్రెసు సభ్యులుగా కూడా ఉన్నారు. రాజకీయ బాధితుడుగా వీరికి బస్‌రూట్ పర్మిట్ యిచ్చినట్లు ఆ పర్మిట్ సంపాదించిపెట్టిన జిల్లా కాంగ్రెసు బాధ్యులు దానిని కాజేసి కండక్టరుగా పని చేయమనగా నరసింహారావుగారు నిరాకరించినట్లుకూడా ఇక్కడి ప్రజలు అనుకుంటున్నారు. ప్రజలందరు సుఖంగా బ్రతుకుతున్నారని ఒక ప్రక్కన రాజగోపాలాచారి వంటి కాంగ్రెసు నాయకులు ఉపన్యాసాలు చెప్పటం, రెండవ పక్కన ప్రజల సంగతి అటుంచి కాంగ్రెసు సేవకులు దారిద్ర్యంతో మరణించటం ప్రజలు విస్మయంగా చెప్పుకుంటున్నారు. (వి. వి.)

సభలు సమావేశాలు

నెల్లూరుజిల్లా ఆత్మకూరు తాలూకా రైతుమహాసభ 28-5-53 న ఆత్మకూరులో జరుగుతుంది.

♦ ♦ ♦

పొన్నూరు తాలూకా రైతుసంఘ ప్రథమ వార్షిక మహాసభలు జాన్ 8, 9, 10 తేదీలలో కంచేపల్లి గ

సెప్టెంబరు ఆఖరుకు ఆంధ్రరాజధానిలో ఆంధ్ర ప్రభుత్వశాఖల పనిప్రారంభం

ఈలోగా సుమారు 20 లక్షలతో రాజధాని ప్రదేశంలో భవనాలు నిర్మించే సూచన

['విశాలాంధ్ర' విలేఖరి]

మద్రాసు, మే 25

నవ్యాంధ్రరాష్ట్ర ప్రభుత్వం ఏడు శాఖలతో సెప్టెంబరు ఆఖరుకే కొత్త రాజధానిలో పని ప్రారంభించవచ్చునని ఇక్కడ తెలుస్తున్నది.

ఉద్యోగుల విభజనసంఘం పని ఈ నెలాఖరుకు పూర్తి అవుతున్నది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి సుక్తాంకర్ మద్రాసు వచ్చినపుడు ఉద్యోగుల విభజన సంఘం చేసిన పని, సిఫారసులు బయటికి వచ్చి ముందు పెట్టబడతాయి. సుక్తాంకర్ జూన్ మొదటి వారంలో విభజనసంఘం సిఫార్సులను పరిశీలిస్తారు. ఆటుపిమ్మట ఆ సిఫార్సులు మద్రాసు మంత్రివర్గ ఉపసంఘం పరిశీలనకు పంపబడతాయి. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులను పరిశీలించి వాటికి అంతిమ స్వరూపాన్నిస్తుందని తెలుస్తున్నది.

అనంతరం ఈ సిఫార్సులు కేంద్ర ప్రభుత్వ ఆమోద ముద్రకు పంపబడతాయి.

ఉద్యోగుల విభజన సందర్భంలో ఆంధ్ర, అవశిష్ట రాష్ట్రాల మధ్య ఉన్న ఉద్యోగులను వెనుకటం చొప్పున పంచుకోవాలని మద్రాసు ప్రభుత్వంలోని తమిళ వర్గాలవారు సూచించారట. ఇప్పటికే ప్రభుత్వ శాఖలలో ఆంధ్రుల నిష్పత్తి నాలు తక్కువగా వున్నదనీ, వెనుకటం పంచితే ఆంధ్రులకు యింకా అన్యాయం జరగగలదనే వుద్దేశ్యంతో విభజన సంఘంలోని ఆంధ్ర ప్రతినిధులు తమిళ ప్రతినిధుల సూచనలను నిరాకరించారట. న్యాయమూర్తి వాంచూ ఉద్యోగుల విభజన జనాభానిష్పత్తిలో అంటే 36 : 64 నిష్పత్తిలో జరగాలని సూచించారు.

ఆంధ్రకు ప్రస్తుతం వున్న ఐ. సి. యస్. వుద్యోగులు ముగ్గురే గనుక ఆంధ్రప్రభుత్వ శాఖలకు ఆధిపత్యం వహించడానికి ఆంధ్రేతర ఐ. సి. యస్. ఉద్యోగులను తీసుకుని లోటు భర్తీ చేయడం జరుగుతుందని భావించబడుతున్నది. మద్రాసుప్రభుత్వానికి ఇప్పుడున్న ఐ. సి. యస్. ఉద్యోగుల్లో మూడవవంతు ఉద్యోగులు (జనాభా నిష్పత్తి ప్రకారం) తీసుకోబడగలరనీ అంటే 11 మంది ఐ. సి. యస్. ఉద్యోగులు ఆంధ్రకు కేటాయించబడగలరనీ యితర వర్గాలద్వారా తెలుస్తున్నది. ఐ. సి. యస్. ఉద్యోగుల విభజన పూర్తి అయింది.

ఆంధ్రప్రభుత్వానికి 7 శాఖలుండాలని విభజనసంఘం సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నది. ఆంధ్ర ప్రభుత్వం సెక్రటేరియట్ మద్రాసులోనే లాంఛనంగా ఆగస్టు నెలనుండి ప్రత్యేకంగా పనిచేయడం ప్రారంభ మవుతుందట. సెప్టెంబరు "రెండవ వారంలో ఆంధ్ర ప్రభుత్వ శాఖలకు కేటాయించబడ్డ ఉద్యోగులు, రికార్డులు, ఆంధ్రరాజధానికి తరలించబడగలవని తెలుస్తున్నది. సెప్టెంబరు ఆఖరుకు ఆంధ్రరాష్ట్ర రాజధానిలో ఆంధ్ర ప్రభుత్వశాఖలు పని చేయడం ప్రారంభ మౌతుందని అనుకుంటున్నారు. ఫైళ్ళ విభజన యీ సంవత్సరానికి సంబంధించినంతమట్టకు పూర్తి అయింది. వెనకటి సంవత్సరాల ఫైళ్ళు, రికార్డుల విభజన యింకా జరగాల్సి వుందట.

ఆంధ్రరాష్ట్ర రాజధాని జూన్ 1 వ తేదీన ఆంధ్ర సభ్యుల సమావేశంలో తేలుతుంది గనుక అక్టోబరు లోపల పదిహేడు, యిరవై లక్షలు ఖర్చుపెట్టి రాజధాని నగరంలో; నూతన ప్రభుత్వ కార్యాలయాలకు, ఉద్యోగుల వసతికి అవసరమైన భవనాలు నిర్మించ బడగల వని తెలుస్తున్నది.

కేంద్ర సంస్కృత కళాశాల

కాశీలో నెలకొల్పాలని సంస్కృత మహా సమ్మేళన తీర్మానం

బుషికేశం, మే 25

అఖిలభారత సంస్కృత మహా సమ్మేళన 20 వ వార్షిక సమావేశం నిన్న నిక్కడ ముగిసింది. సంస్కృతానికి అంతర్జాతీయ ప్రచారం చేయాలని, అందుకోసం ప్రధాన కార్యాలయాన్ని ఢిల్లీలో నెలకొల్పాలని వారు నిర్ణయించారు.

కాశీలో కేంద్ర సంస్కృత కళాశాలను నెలకొల్పాలని, ఇక్కడ అత్యున్నత విద్యాభ్యాసానికి అవకాశాలు కల్పించాలని ఒక తీర్మానం చేశారు.

విద్యార్థులకు సంస్కృతాన్ని నిర్బంధంగా బోధించాలని, సాత్త్విక సంస్కృతి కావ్య సృష్టికి ప్రభుత్వం సహాయం చేయాలనికూడా తీర్మానాలు చేశారు.

ఈ మహాసమ్మేళనానికి యు. పి. కాన్సిలు సభ్యుడు శ్రీ హరిగోవింద మిశ్రా అధ్యక్షులుగా ఎన్నిక అయినారు. శ్రీ అనంతశయనంఅయ్యంగార్, పండిత గిరిధారీ శర్మ వ్యావహారికాధ్యక్షులు, శ్రీ కేదారనాథ్ ప్రధాన కార్యదర్శి.

బళ్ళారి తాలూకాపై జస్టిస్ మిశ్రా తీర్పు

అంతిమ నిర్ణయం రాజ్యాలదని ప్రకాశంగారి వ్యాఖ్య

ఉదకమండలం, మే 25

బళ్ళారి తాలూకాపై జస్టిస్ మిశ్రా తీర్పు, దానికి కేంద్ర ప్రభుత్వ ఆమోదం అంతిమ నిర్ణయాలు కావని టంగుటూరి ప్రకాశం పంతులుగారు నేడొక ప్రకటనలో పేర్కొన్నారు. అంతిమ నిర్ణయాన్ని సరిహద్దు సంఘం మాత్రమే ఇవ్వగలదని, కేంద్ర ప్రభుత్వం సరిహద్దు సంఘాన్ని ఆలస్యం లేకుండా నియమించాలని అన్నారు.

"తమిళ ప్రభావంతో తిరుపతిని నేను కోరడంలేదు"

మంత్రి శంకరరెడ్డి సంజాయిషీ

మద్రాసు, మే 25

తమిళ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి ప్రభావం ఇతరంగా తానూ, ఆంధ్ర్య రంగా తిరుపతిని రాజధానిగా కోరుతున్నామని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు చేసిన ఆరోపణకు ఆధారం లేదని స్థానిక శాఖా మంత్రి శ్రీ నాయకంటి శంకరరెడ్డిగారు, పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానంగా తెలియజేశారు.

ఆయన ఈ సందర్భంలో యిలా అన్నారు:

తిరుపతి గుణ విశేషాలను చూసి అది రాజధానిగా ఉండాలని మొట్టమొదట కనిపెట్టింది రంగాగారు. తిరుపతిని రాజధానిగా చేస్తే రాయలసీమ వారు సంతోషిస్తారు. తిరుపతిలో పుష్కలంగా ధర్మసత్రాలున్నాయి. అందులో ప్రభుత్వ కార్యాలయాలు పెట్టుకోవచ్చు.

విజయవాడ - గుంటూరులలో కంటే తిరుపతిలోనే ఎక్కువ భవనాలున్నాయా అని విలేఖరులు ప్రశ్నించగా శ్రీ శంకరరెడ్డిగారు విజయవాడ గుంటూరులలో భవనాలు ఉన్నప్పటికీ తిరుపతిలో ఉన్నన్ని సత్రాలు భవనాలు అక్కడ లేవన్నారు.

విజయవాడ అన్ని రైలు, రోడ్డు మార్గాలకు కూడలి స్థలంకదా అని ప్రశ్నించగా విజయవాడ గుంటూరులు వేడిగా ఉంటాయని తిరుపతిలోచల్లగా ఉంటుందని శంకరరెడ్డిగారు సమాధానం చెప్పారు.

అయితే విజయవాడవేడి ఢిల్లీ వేడి కంటే హెచ్చా అని మరల విలేఖరులు అడుగగా శ్రీ రెడ్డిగారు ఢిల్లీలో వేడి హెచ్చుగాఉన్నా అక్కడ ఎయిర్ కండిషన్డ్ గదులూ, యితర సౌకర్యాలు ఉన్నాయనీ, అలాంటిది విజయవాడలో లేదని అన్నారు.

తిరుపతి న్యాయవాదులే మాకు రాజధానివద్దు ఇక్కడ హైకోర్టు పెట్టమని కోరుగదా అని ప్రశ్నించగా మంత్రిగారు "న్యాయవాదులకు ఎప్పుడూ హైకోర్టుమీద నేదృష్టి అని అన్నారు.

తిరుపతి రాజధాని కావాలన్న విషయంలో రాయలసీమలోనే ఏకాభిప్రాయం లేనిపక్షంలో ఏమి జరుగుతుందని ప్రశ్నించగా అలాంటి ప్రదేశంలో రాజధాని పేరే ప్రదేశానికి పోకతప్పదని రెడ్డిగారన్నారు.

తుంగభద్ర ప్రాజెక్టు ఖర్చు

8 కోట్లు మైసూరు ప్రభుత్వం భరించాలని తెన్నేటి విశ్వనాథంగారి సూచన

విశాఖపట్నం, మే 25

జస్టిస్ మిశ్రా నిర్ణయం ఫలితంగా తుంగభద్ర ప్రాజెక్టు మైసూర్ ప్రభుత్వానికి పోయినందున, మైసూర్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టు ఖర్చుకుగాను 8 కోట్లు భరించాలని తెన్నేటి విశ్వనాథంగారు నేడొక ప్రకటనలో సూచించారు.

విశ్వనాథంగారు తన ప్రకటనలో యిలా అన్నారు:

"జస్టిస్ మిశ్రా తీర్పును వెంటనే అంగీకరించిన కేంద్ర ప్రభుత్వం ఆ నిర్ణయంవల్ల కలిగే ఆర్థిక ఫలితాలనుగూడా గమనించవలసివుంది. అలాగే తాలూకాను పుచ్చుకున్న మైసూరు ప్రభుత్వం కూడా ఆర్థిక ఫలితాలను గమనించాలి.

తుంగభద్ర ప్రాజెక్టు ప్రారంభానికి ముందు 1945 లో ఈ నిర్ణయం జరిగిందనుకుందాము. ఇప్పుడు మైసూరుకు వెళ్ళిన 134 గ్రామాలకు, ఆంధ్రలో నేవున్న 219 గ్రామాలకు తుంగభద్ర ప్రాజెక్టు ఉపయోగపడుతుంది. అందుచేత ఈ ప్రాజెక్టు నిర్మాణ ఖర్చు ఆంధ్ర, మైసూర్ ప్రభుత్వాలు 219:134 నిష్పత్తిలో భరించాలని ఒక ఒడంబడిక జరిగివుండేది.

తమిళ్, ఆంధ్రరాష్ట్రాల విభాగంలో జాయింటు ప్రాజెక్టులు లేవు. అందుచేత ఖర్చుల విభజన సమస్య తలెత్తలేదు. కాని మైసూర్, ఆంధ్రరాష్ట్రాలకు మధ్య కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను కల్పించింది. భూభాగాన్ని, ప్రాజెక్టును ఆతురతతో స్వీకరించిన మైసూర్ ప్రభుత్వం తమ్మాలంగా ఏర్పడే భారాన్నికూడా భరించాలి.

తుంగభద్ర ప్రాజెక్టు ఖర్చును మద్రాసు, హైద్రాబాద్ ప్రభుత్వాలు భరిస్తాయని మైసూర్ ఫలితాలను అనుభవిస్తుందని ముఖ్యమంత్రి హనుమంతయ్య అన్నారు. ఈ విధమైన బహుమతి మైసూర్ పొందజాలదు.

తుంగభద్ర ప్రాజెక్టు ఖర్చు అంచనా 17 కోట్లు. 1953 ఆఖరికి 14-1/2 కోట్ల ఖర్చయి వుంటుంది. అందుచేత-

1. ఈ ప్రాజెక్టు పెట్టుబడి ఖర్చులో తన వంతుగా మైసూర్ ప్రభుత్వం 8 కోట్లు భరించాలి. అలాగే హైడ్రో విద్యుచ్ఛక్తి స్కీము ఖర్చులో కూడా తగుభాగం తీసుకోవాలి.

2. 8 కోట్ల పెట్టుబడికి అయ్యేవడ్డీని కూడా మైసూరు ప్రభుత్వం భరించాలి.

3. ఆంధ్రరాష్ట్రంపై రుద్దబడే అప్పులోకూడా 8 కోట్లకు తగునిష్పత్తిలో మైసూరుప్రభుత్వం భాగం తీసుకోవాలి.

బళ్ళారి తాలూకాను మైసూరుకు దఖలు పర్చటంవల్ల ఏర్పడే ఆర్థిక ఫలితాలను చర్చించిన జస్టిస్ మిశ్రా, బళ్ళారి జిల్లాలో ఆయవ్యయాలను మాత్రమే ప్రస్తావించారు. తుంగభద్ర ప్రాజెక్టు ఖర్చును, దానిని విభజించవలసిన అవసరాన్ని మరచిపోయారు.

అందుచేత పై విషయాలలోకూడా కేంద్రప్రభుత్వం తగు ఏర్పాట్లుచేయాలి. ఇతరుల ఆస్తులను కాజేయడానికి ముందుకు వచ్చిన మైసూర్ ప్రభుత్వం తద్వారా వచ్చే ఆర్థిక భారాన్ని నిరాకరించటానికి ప్రయత్నం చేయరాదు."

ఇండియా-పాకిస్తాన్ సమస్యల పరిష్కారం

మంత్రులకు ఇండియా ప్రభుత్వ ఆదేశం

న్యూఢిల్లీ, మే 25

ఇండియా ప్రభుత్వం తన మంత్రులందరికీ ఒక ఆదేశం పంపుతూ ఇండియా పాకిస్తాన్‌ల మధ్యగల సమస్యలపై ఆయా పాకిస్తాన్ మంత్రులతో ఉత్తర ప్రత్యుత్తరాలను ప్రారంభించి సమస్యల పరిష్కారానికి పూనుకో వలసిందిగా కోరింది.

ఈ ఉత్తరువులు ఉభయ దేశాల మధ్యగల భేదాలను పరిష్కరించుకోడానికి ఇండియా - పాకిస్తాన్ ప్రభుత్వాలు నిర్ణయించుకొన్న పథకాన్ని అనుసరించియివ్వబడ్డాయి.

ఉభయ దేశాల ప్రతినిధులతో ఏర్పడే సాధ్యకమిటీలో భారత ప్రతినిధుల పేర్లు ఒకటి రెండురోజుల్లో ప్రకటించబడతాయి.

వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం

త్రివేండ్రం, మే 25

భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ సమావేశం ఈ నెలాఖరులో ఇక్కడ రెండురోజులపాటు జరుగుతుంది. "నేషనల్ హెరాల్డ్" సంపాదకుడు శ్రీ చలపతిరావుగారు అధ్యక్షతవహిస్తారు.

భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు వందకులని జర్నలిస్టులు ఈ సమావేశానికి హాజరవుతారు.

వియత్‌నామ్‌లో కొత్త భూసంస్కరణలు

దొరలద్రోహుల, సామ్రాజ్యవాదుల భూమి రైతులకే

హాంగ్ కాంగ్, మే 25

వియత్ నామ్‌లో కొత్త భూసంస్కరణలను ప్రవేశపెట్టినట్లు నవ్యచీనా వార్తాసంస్థ తెలియజేసింది. భూస్వాములను దిక్కించవలసిన దేశాలలో ప్రజాకోర్టులు నెలకొల్పవలసిందని కూడా వియత్ మిన్ నాయకులు ఉత్తర్వులిచ్చినట్లున్నదని ఈ వార్తా సంస్థ తెలియచేసింది.

భూమికొలత, కప్లీచేట్లను 100 కి 25 నుండి 50 వరకు తగ్గించాలని, ఫ్రెంచి వలస అధిపతులు, వియత్ నామ్ దేశద్రోహులు, అభివృద్ధి నిరోధక వ్యక్తుల భూములను జప్తుచేసి రైతులకు పంచిపెట్టాలని ఇప్పుడు ప్రవేశపెట్టిన కొత్తచట్టం తెలియజేస్తుంది.

ఇది వరకటి భూ సంస్కరణలు 5 లక్షలకు పైగా రైతులకు పంచిపెట్టబడినప్పటికీ స్థానిక భూస్వాముల ప్రతిఘటన కుట్రలవల్లనూ స్థానిక అధికారులు సరిగా ఆ చట్టాన్ని అమలుపరచనందువల్లనూ ఈ సంస్కరణలు సరిగా అమలులోకి రాలేదని కొత్త చట్టం పేర్కొన్నట్లు నవచైనా వార్తా సంస్థ తెలియజేసింది.

మంత్రి వర్గంతో రీమంతనాలు

జనరల్ రీక్లార్క్‌మార్క్‌తో మాట్లాడిన పిదప సింగ్మన్ రీ తన మంత్రివర్గాన్ని సమావేశపరిచాడు. పూసాన్‌నుండి కొందరు మంత్రులు ఈ సమావేశానికి విమానాలపై వస్తున్నారు.

ఈ సంవత్సరం పోస్టాఫీసు భవనాల నిర్మాణానికి, ఉద్యోగుల నివాసాల నిర్మాణానికి 2 కోట్లు బడ్జెటులో కేటాయించ బడినాయని మంత్రి జగజీవనరాం తెలిపారు.

యుద్ధ ఖైదీల అంతిమ పరిష్కారం

అమెరికా కొత్త సూచనలు

న్యూయార్కు, మే 25

యుద్ధ ఖైదీల తరలింపు సమస్యపై అంతిమ నిర్ణయం చేయడానికి ఐ. రా. సమితికి అప్పగించాలని అమెరికా సూచించే కొత్త ప్రతిపాదనలలో ఉండగలదని దక్షిణ కొరియా అభిజ్ఞవర్గాలు చెప్పినట్లు న్యూయార్కు రేడియో టేపుల్లు ప్రసారం చేశాయి.

పెకింగ్ రేడియో ప్రకటన

సియోల్, మే 25

కొత్త ప్రతిపాదనలను సూచించడానికి తాముసిద్ధంగా ఉన్నామని అమెరికా వారు చెప్పినట్లు, పెకింగ్ రేడియో, ఉత్తరాది వారి ప్రకటనను ఉల్లేఖించుతూ ఒక ప్రకటన చేసింది.

అమెరికావారు ఒక కార్యనిర్వహణ సమావేశం జరపమని కోరారనీ, సంప్రతింపులకు ఆరురోజుల వ్యవధిని కోరారని కూడా ఈ రేడియో ప్రకటించింది. రహస్య సంప్రతింపులలో ఒకభాగమైన కార్య నిర్వాహణ సమావేశం జరిగాక, జూన్ 1 వ తేదీ వరకు సంప్రతింపులు వాయిదా పడ్డాయి.

సూనె కంపెనీల కార్మికులకు బోనస్

బొంబాయి, మే 25

స్టాండర్డు వాక్యూం, కాల్టెక్స్, బర్మాషెల్ కంపెనీల కార్మికులకు $4\frac{1}{2}$ నెలల బోనసు గుమాస్తాలకు $3\frac{1}{2}$ నెలల బోనసివ్వాలని లేబర్ అపెలేట్ ట్రిబ్యునల్ నేడు తీర్పుచెప్పింది.

1950-51 సంవత్సరాలకు ఈ బోనసులు ఇవ్వబడతాయి. చేసిన జీతం ప్రాతిపదికపై బోనస్ లెక్కకట్టబడుతుంది. యజమానులు ఐచ్ఛికంగా ఏమైనా చెల్లించివుంటే ఆ మొత్తం మినహాయించ బడుతుంది.

బజారుధరలు

విజయవాడ, మే 26

(మధ్యాహ్నం సం. 1.0)

బంగారం ధరలు		
మేలిమి : పాట్లా	రు.	87- 8-0
పూసా		87- 4-0
నగరము		54- 4-0
కొండి : 100 తులములు		162- 8-0
1 తులము		1-10-3
ధాన్యం ధరలు		
24 నెంబరు	రు.	32- 0-0
వంకసన్నాలు		29-12-0
12 నెంబరు		28- 8-0
అక్కుర్లు		28- 0-0
కుసుమ		28- 0-0
కొణిమణి		28- 0-0
బియ్యం ధరలు		
24 నెంబరు	రు.	70- 0-0
వంకసన్నాలు		65- 0-0
12 నెంబరు		63- 0-0
అక్కుర్లు		62- 8-0
కుసుమ		62- 8-0
కొణిమణి		62- 8-0
అపరాల ధరలు		
మినుములు 240 పౌ॥	రు.	62- 4-0
కందులు 240 పౌ॥	రు.	47- 0-0
నల్లపెసలు మాగాణి ,,	రు.	52- 0-0
పచ్చపెసలు ,, 280 పౌ॥		52- 4-0
పచ్చపెసలు (మెట్టవి) ,,		70- 0-0
శెనగలు		59- 0-0
ధనియాలు 90 పౌ॥		32- 0-0
ఉలవలు		46- 0-0
ఆముదాలు		46- 0-0
పంచదార 229 పౌ॥ బస్తా		87- 4-0
బెల్లం మణుగు		7- 6-0
మిర్చి ,,		26- 0-0
వేరుశెనగ పప్పు 177 పౌ॥		78- 12-0
,, నూనె మణుగు		21- 6-0
,, కేక్ 160 పౌనులు		17- 4-0
,, మడ్డిపిండి 160 పౌ॥		18- 8-0
కొబ్బరి కాయలు 1,000		156- 0-0
పొలకొల్లువి		125- 0-0
కొబ్బరి నూనె డబ్బా		32- 4-0

వరినారు
మా వద్ద K. 12, బాట్టీ ఇసుక నారు అమ్మకానికి సిద్ధముగా వుంది. కావలసినవారు త్వరపడి తీసుకోండి.
కాట్రగడ్డ మధుసూదనరావు
వెంకట్రాజపురం-విజయవాడ-2.

27—5—53

శేష్ మహల్
శుకరంభ
అంబలిదేవి, భారతధూషణి
2 వ వారం మూడు ఆటలు

శ్రీమారుతి సినిమా
కన్నతల్లి
జి. వరలక్ష్మి, నాగేశ్వరరావు, వసంత
4 వ వారం రెండు ఆటలు

శ్రీ సరస్వతి
ఇన్‌స్పెక్టర్ (తెలుగు)
అంజలిదేవి, బాలసుందర్, మన్మథం.
రెండు ఆటలు

శ్రీదుర్గాకళామందిరం
తండ్రీ
బి. యస్. సరోజ, ప్రేమనజీర్
4 వ వారం రెండు ఆటలు

శ్రీ లీలామహల్
SAVAGE DRUMS AND RED LIGHT
డబుల్ ప్రోగ్రాం
మూడు ఆటలు

నేటి ఉష్ణోగ్రత

విజయవాడ, మే 26

విజయవాడ పట్టణంలో నేటి ఉష్ణోగ్రత 114.0 డిగ్రీలున్నది.

స్వయముగా ఇంగ్లీషు నేర్చుకొనుటట్లు?

స్వకీయోపాధ్యాయ (Self-Instructor in English Grammer) ఒక్క నెలలో స్కూల్ ఫైనల్ పరీక్ష వరకు తప్పక ఇంగ్లీషు నేర్పితీరును. ఎవరు నేర్పనక్కరలేదు. వెల రూ. 2/- నేడే వ్రాయండి.

M. D. Devadanam,
Gudivada, Krishna Dt.

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త :— కాట్రగడ్డ రాజగోపాలరావు
ముద్రణ :— స్వతంత్ర కన్‌సర్న్సు లిమిటెడ్‌వారి స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు: లకింగ్ హాంసేట, విజయవాడ
సంపాదకవర్గం :— మద్దుకూరి చంద్రశేఖరరావు [అధ్యక్షుడు]
కంభంపాటి సత్యనారాయణ, కాట్రగడ్డ రాజగోపాలరావు

నేడు విడుదల!